THE ANDHRA PATRIKA-MADRAS.

కస్తూరిబా గ్రామసేవికా శిక్షణ కేంద్రము
సీతానగరం – (వయా) రాజమండ్రి.
సీతానగర ఆశ్రమమందు, పై శిక్షణా కేంద్రములో 1952 సం. జూన్ 15 తేదీనుండి. శిక్షణ తరగతులు ప్రారంభమగును. ఈ సం. లో 25 మందిని చేర్చుకొనుటకు అవకాశముగలదు. చేరదలచినవారు 15-5-52 లోగా పై చిరునామాకు దరఖాస్తులు పంపుకొనవలెను.

ఆంధ్రపత్రిక

నేడే చూడండి
శ్రీరంజనీలో
ప్రేమ
భానుమతి, నాగేశ్వరరావు నటించినది.
డైరెక్షన్: రామకృష్ణ

Regd. No. M, 1118 సంపుటం 38. సంచిక 345 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO శనివారం 22-3-1952 వెల 1 అణా. హాలీ 0-1-2.

హైదరాబాద్ కొత్త అసెంబ్లీ తొలి సమావేశం ప్రారంభం

అఖిలభారత కాంగ్రెస్ సంఘం కలకత్తా సమావేశానికి ఏర్పాట్లు

మంత్రివర్గాలభవిష్యత్ కర్తవ్యంపై నిర్ణయాలు జరిగే సూచన

కలకత్తా, మార్చి 20: కాంగ్రెసు అధ్యక్షుడు పండిత నెహ్రూగారు నిర్మూలనమీద తగిన సమన్వయం కుదర్చటమే ప్రభుత్వ ప్రధానోద్దేశ్యమని భారతప్రభుత్వ వాణిజ్య పరిశ్రమల శాఖా కార్యదర్శి కుర్తాంకర్ నేడిక్కడ మహారాష్ట్ర వాణిజ్యమండలిలో మాట్లాడుతూ ప్రకటించారు.

"తేయాకు, కాఫీ, మిరియాలు మొదలైన సరుకులకు దేశీయంగాఉన్న మార్కెటును పరిగా కంట్రోలు చేసి, ఎగుమతులకూ, దేశీయావసరాలకూ సమన్వయం కుదిర్చినట్లయితే మార్కెట్ మాంద్యం మొదలైనవి అదృశ్యం కాగలవు.

దిగుమతి కంట్రోలు విధానంలో స్థిర నిలకడ సాధించాలని నేను ఉద్దేశిస్తున్నాను. దానికి రెండు మార్గాలు ఉన్నవి. (1) ఆవాంతరం సంభవిస్తే నేతిప్పు దిగుమతి విధానంలో మార్పుఉండకూడదు (2) ఏదయినా మార్పు చేసేటప్పుడు టారిఫ్ బోర్డువంటి నిపుణుల సంఘం దానిని పరిశీలించాలి.

యుద్ధప్రమాదం తగ్గిపోయింది

[redacted] రాజ్యాల ఆత్మ విశ్వాసం

లండన్, మార్చి 20: పాశ్చాత్య రాజ్యాల రాజకీయ వేత్తలు ఇటీవల చేస్తున్న ప్రకటనలను బట్టిచూస్తే, వారికిపుడు యుద్ధభయం చాలవరకు తొలగిపోయిందని స్పష్టంఅవుతున్నది. పునరాయుధధారణ కార్యక్రమాలు ముందుకు సాగుతున్న కొద్దీ పాశ్చాత్య రాజ్యాలలో ఇట్టి ఆత్మ విశ్వాసం కలగటం ఆశేది ఆశ్చర్యం ఏమీలేదు.

కమ్యూనిస్టు దురాక్రమణ అరికట్టబడిందనీ, వివిధ జాతులమధ్య నున్నదు శాంతి సామరస్యాలు ఏర్పడగలవని తాను ఆశిస్తున్నానని అధ్యక్షుడు ట్రూమన్ క్రిందటివారంలో కొక్కి చెప్పాడు. ఇలాగే, యుద్ధం ఇప్పట్లో రాదనీ, యుద్ధాన్ని శాశ్వతంగా నివారించవచ్చునని చర్చిల్ గూడా అంతకుముందు ఒక ప్రకటన చేశాడు; గడచిన కొలది నెలలుగా పాశ్చాత్యరాజ్యాల వాయకులు ఇంచుమించు అందరూ ఇలాంటి ఆశాభావాన్నే వ్యక్తం చేస్తున్నారు.

కేశములనుగురించి తగుజాగ్రత వహిస్తే ప్రతిస్త్రీ తన సౌందర్యమును అధికముచేసికొనగలదు కమనీయత్వక్ టాంకో సువాసనగల కాస్టర్ హెయిరాయిలును శిరస్సుపై మర్దించి, ప్రతివారము కొబ్బరినూనె షాంపూతో కేశములను కడిగితే మీరు కూడా అధిక అందముగానే అగుపడగలరు.

టాంకో
సువాసనగల
కాస్టర్ హెయిరాయిల్
కొబ్బరినూనె షాంపూ
టి. టాటా ఆయిల్ మిల్స్ కం॥ లి॥

శ్రీమండుములనరసింగరావుఅధ్యక్షత

171 మంది సభ్యులప్రమాణ స్వీకారం

హైదరాబాదు, మార్చి 21: హైదరాబాదు, సికింద్రాబాదు నగరాలకు మధ్యగా కేంద్రస్థానంలో, దివ్యోద్యానమైన 'పబ్లిక్ గార్డెన్సు' నడుమనున్న సుందర పురమందిరంలో నేటి ఉదయం 10-35 గంటల శుభముహూర్తాన నరికొత్తగా నిర్మాణమైన హైదరాబాదు శాసనసభ సమావేశమైంది.

తాత్కాలిక స్పీకరు మండుముల నరసింగరావుగారు సభాధ్యక్షతి వహించారు. ఆయన సరిగా 10-35 గంటలకు సభలో ప్రవేశించారు. అప్పటికే సభ్యులందరు తమ తమ స్థానాల్లో ఆసీనులై ఉన్నారు.

సభా ప్రారంభంలోనే నరసింగరావుగారు లేచి, ఆసలు స్పీకరును సభవారు ఎన్నుకొనేదాకా తాత్కాలిక స్పీకరుగా తమను నియమిస్తూ రాజప్రముఖ్ నిజాముగారు చేసిన ప్రకటన పత్రికను సభవారికి చదివి వినిపించారు.

పిమ్మట నేటి ఏకైక కార్యక్రమమైన ప్రమాణ స్వీకరణ ప్రారంభమైంది.

మొట్టమొదట ప్రమాణ స్వీకారం చేసినవారు ముఖ్య మంత్రి బూర్గుల రామకృష్ణరావుగారు. భారతిరాజ్యాంగాన్ని విధేయ విధేయతలతో తిలదాలుస్తూ వ్యవహరిస్తానని ప్రమాణం చేశారు. దాని నాయన ఇంగ్లీషులో చేశారు. ఆయన పిమ్మట ఆయన సహచరులు 12 మంది ప్రమాణ స్వీకారం చేశారు. హోంమంత్రి బిందూగారు హిందీలో ప్రమాణం చేశారు.

మంత్రులయిన పిమ్మట మహిళా మణులు ఎనిమిదిమందీ అరుట్ల కమలాదేవిగారి ఆధ్వర్యత్వంతో వెళి ప్రమాణ పదవాలు పఠించారు. లక్ష్మీబాయిగారు ఈప్రమాణ స్వీకరణకని ఆస్పత్రి నుంచి ప్రత్యేకం పనికట్టుకొనివచ్చి యిందులో పాల్గొన్నారు.

అటుతర్వాత తక్కిన అందరు సభ్యులూ యథావిధిని ప్రమాణ స్వీకారంచేశారు.

సభి మరి కాసేపట్లో ప్రారంభమవుతుందనగా ముఖ్యమంత్రి రామకృష్ణరావుగారు సభి అంతటా కలియదిరిగి సభ్యులందరితోనూ కరచాలనం చేసి, అందరినీ అభినందించారు.

ఈ ప్రమాణ స్వీకరణ తంతు అంతా తాత్కాలిక స్పీకరు నరసింగరావుగారి అధ్యక్షతన, ఆయన చెప్పిన చొప్పున జరిగింది.

మొత్తం 175 మంది సభ్యులపైకి, వాలుగు స్థానాలకు ఉప ఎన్నికలు జరుగవలసి యున్నందున నేడు హాజరైన సభ్యుల మొత్తం 171. అందులో కాంగ్రెసువారు 93 గురు; పీపిల్సు డిమోక్రటిక్ ఫ్రంటు 88; సోషలిస్టులు 11; పి. డబ్ల్యు. పార్టీ 10; షెడ్యూల్ జాతుల ఫెడరేషను 5; స్వతంత్రులు 14.

జపాన్ శాంతిసంధి

అమెరికా సెనేట్ ఆమోదం

వాషింగ్టన్, మార్చి 20: అమెరికా సెనేట్ నేడు జపాను శాంతిసంధిని ఆమోదించింది. దీనితోపాటు అమెరికా జపాను పరస్పర రక్షణదట్టాన్ని గూడా ఆమోదించింది. ఈ ఒప్పందాలనేగాక, ఈ సెనేట్ ఆస్ట్రేలియా, న్యూజిలాండు, అమెరికాల మధ్య జరిగిన పరస్పర సహాయపథకాన్ని గూడా నేడు ఆమోదించింది.

"సుప్రీముకోర్టు తీర్పు ఫలితంగా దుర్భరపరిస్థితి ఏర్పడింది"

రంగుజాతుల వోటర్లజాబితాచట్టం చెల్లదన్నందుకు ద. ఆఫ్రికా ప్రధాని ఆందోళన

కేప్‌టౌన్, మార్చి 20: కేప్‌రాష్ట్రంలో నల్లజాతివారు తెల్లజాతివారితోకలిసివోటుచేయడానికి వీలులేకుండా, వారికి ప్రత్యేక వోటరు జాబితాలు ఏర్పాటుచేస్తూ దక్షిణ ఆఫ్రికా ప్రభుత్వం చేసిన శాసనం చెల్లనేరదని సుప్రీంకోర్టు ఈవేళ తీర్పు ఇచ్చింది. దక్షిణ ఆఫ్రికా ప్రధాని డా॥ డేనియల్‌మలాన్ ప్రజాప్రతినిధిసభలో ఈ మధ్యాహ్నం ఒక ప్రకటనచేస్తూ, ఈ తీర్పువల్ల దక్షిణ ఆఫ్రికా శాసనసభకు తీరని అపచారం జరిగిందని అన్నారు.

రాజ్యాంగరీత్యా దేశానికి ఇప్పుడు జటిలమైన సమస్య ఏర్పడింది. ప్రజాస్వామ్య పద్ధతులను అనుసరించి సక్రమంగా ఎన్నిక అయిన ఏ శాసనసభికైనా సర్వాధికారం స్వతంత్రాధికారం వుండితీరాలి. కాని ఇప్పుడు శాసనసభ యొక్క ఈశాసనాధికారాన్నే తృణీకరించినట్లయింది. శాసనసభి ఏ శాసనాలు చేయవచ్చు, ఏది చేయకూడదో అడుగుడునవా సుప్రీంకోర్టే ఆదేశించడానికి మొదలుపెడితే, ఇక అంతకంటే దుర్భరమైన పరిస్థితి యింకొకటి వుండదు. దక్షిణ ఆఫ్రికా ప్రజలు ఈ విపరీత్యాన్ని సహించి వూరుకోరని నా విశ్వాసం. అదీగాక సుప్రీంకోర్టు ఇదివరలో ఇచ్చిన ఒక తీర్పుకు ఇవాళ చెప్పిన తీర్పు పూర్తిగా వ్యతిరిక్తమైంది. రేపు మళ్లీ ఇదేకేసు విచారణకువస్తే సుప్రీంకోర్టు మళ్లీ యింకో విధంగా తీర్పు చెప్పదని నమ్మకం ఏముంది?

ఇటువంటి రాజ్యాంగ సంబంధమైన ముఖ్య విషయాలను సుప్రీంకోర్టు

(2 వ పేజీ చూడుడు)

నందికొండ ప్రాజెక్టు స్థూలాంశాల పరిశీలన

చీఫ్ ఇంజనీర్ ప్రభృతుల తనిఖీ పర్యటన: కృష్ణా స్కీములను ఏకీకృతంచేసే సూచన

(స్వకీయ విలేఖరి)

విజయవాడ, మార్చి 21: మద్రాసు ప్రభుత్వ పబ్లిక్ వర్క్సు శాఖవారు నందికొండ ప్రాజెక్టుకుడిఒడ్డు సిస్టం స్థూలాంశాల పరిశీలన ప్రారంభించారు. చీఫ్ ఇంజనీరు వెంకటాచారి, సూపరింటెండింగు ఇంజనీర్లు పద్మనాభఅయ్యర్, వేపా కృష్ణమూర్తి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు జి. ఎ. నరసింహారావుగార్లు గతి మూడు రోజులలో ఈసిస్టం గురించి సాంకేతిక తనిఖీ జరిపారు.

వెంకటాచారిగారు నేడిక్కడ మీ విలేఖరితో ప్రసంగిస్తూ, ప్రజలలో ఈ ప్రాజెక్టు మీద, మరిప్రాజెక్టుమీదా లేనంత ఆసక్తి కనిపించిందన్నారు. రాళ్లరప్పలతో కూడిన అటవిప్రాంతంలో కాల్లు పోయేందుకు వీలుగా ఒక దారిని నందికొండకు ప్రజలు తామంతట తాము వేశారంటే ఈప్రాజెక్టు మీద వారికెంత తీవ్రమైన ఆసక్తి ఉన్నదో స్పష్టపుపుతోందన్నారు. ఈ మార్గమూ, ప్రాజెక్టుస్థలం చూసేందుకు వస్తున్న ప్రజానీకమూ మాస్టీ నందికొండ యాత్రాస్థలం అయిందనవచ్చు వస్తారు. అది ప్రాజెక్టుకు యోగ్యమైన ప్రదేశమనీ, ప్రకృతి కూడా చాలా సహాయకారిగా వున్నదనీ, అక్కడ పునాది గట్టిగా వుండేందుకు వీలుగా అడుగున బల్లపరుపుగా రాతి నేల వున్నదనీ అన్నారు.

ఈ ఇంజనీర్లు 18 న నందికొండ ప్రాజెక్టుస్థలం చూశారు. 19 న కాలవగట్టు వెంబడే నెల్లూరుజిల్లామద్దువరకూ 100 మైళ్ళ పైచిలుకు వల్కివచ్చారు. 20 న పులిచింతల ప్రాజెక్టు స్థలం చూశారు.

నందికొండ నీటిని గుండ్లకమ్మకు పారించడం సులభమని తెలుస్తున్నది. అయితే ఇప్పుడప్పుడే నందికొండ కుడి ఒడ్డు సిస్టంను పరిశీలించేందుకు స్పెషల్ డివిజన్‌ను నియమించారని తెలుస్తున్నది. స్థూలపరిశీలనలే జరుగుతాయట. హైదరాబాదు ప్రభుత్వం ఈ ప్రాజెక్టు విషయమై పూనిక వహిస్తున్నది కాబట్టి; ఆనతికాలంలోనే మద్రాస్ ప్రభుత్వంకూడా అవసరమైన వివరాలను తియారుచేయవచ్చునని తెలుస్తున్నది. అంతేకాక ఖోస్లా కమిటీ తమని వేదికను ప్లానింగు కమీషన్‌కు అందజేయడానికి ముందే, మద్రాస్ ఇంజనీర్లు తమ నివేదికనూ, సిఫార్సులనూ ప్లానింగ్ కమీషన్లకు అందచేయడం కూడా సంభవనీయమై తెలుస్తున్నది. వారి సిఫార్సులు కర్నూలు యోగకరంగా, ఆళాపూరితం గావుంటాయనీ, వారు ఆంధ్ర ప్రాజెక్టుల విలీనంవిషయంలో ఒక ఏకీకృతస్కీము సుముఖంగా వుండగలరనీకూడా తెలుస్తున్నది. కృష్ణా గోదావరి స్కీములూ, కృష్ణా స్కీములూ అన్నింటినీ ఏకీకృతం చేస్తారట.

ఇటీవలి ఊహలూ అంచనాలనుబట్టి పులిచింతల ప్రాజెక్టును ఇదివరకు అనుకొన్నదానికంటే తక్కువ ఖర్చుతో, తక్కువ కాలంలోనే కట్టవచ్చునని తెలుస్తున్నది. సంగమేశ్వరం ప్రాజెక్టు కూడా అంతేననీ, పైగా దానికి తక్కువ అవసరమున్నదనీ తెలుస్తున్నది.

నందికొండవిషయంలో ముఖ్యంగా ఇంజనీరింగు చిక్కులు ఏమీ ఉండవట. ప్లానింగ్ కమీషన్ కృష్ణపై ఏదో ఒక్క ప్రాజెక్టుకే సిఫార్సు చెస్తారు. అందుచేత కృష్ణా స్కీములన్నిటినీ ఏకీకృతంచేసి చూపాల్సి వుంది.

కొరియా యుద్ధవిరమణ సంభాషణలు: సైన్యాలు రాకపోకలు జరిపే రేవులపై అంగీకారం

పాన్‌మున్‌జాన్, మార్చి 21: యుద్ధవిరమణ కాలంలో తటస్థదేశాల ప్రతినిధులపర్యవేక్షణక్రింద ఉంచే ప్రదేశాల స్వరూపం పరిశీలించడానికి మరికొంత వ్యవధి ఇమ్మని కమ్యూనిస్టులు ఈ రోజున అభ్యర్థించారు.

యుద్ధవిరమణ కాలంలో సైనికుల రాకపోకలు జరగడానికి, సరకులరవాణాకు ఉపయోగించే రేవులనుగూర్చిన భాగాలికపటాలను ఉభయపక్షాల వారు ఈ రోజున ఒండొరులకు అందచేసుకున్నారు. ఆ పటాలలోపర్యవేక్షకులు ఉపయోగించే రహదారుల స్వరూపంకూడా చూపబడినది. అట్టి రహదారులపై ఉభయపక్షాల వారికి అంగీకారంకుదిరినదని సమితి సైన్యాధికారి కర్నల్ ఆండ్రూకి న్నే ప్రకటించారు.

అయితే కమ్యూనిస్టులు ఈ రోజున ఒక కొత్తప్రతిపాదన చేశారట. సినాంజాను విమానసైన్య కేంద్రంగా మాత్రమే ఉపయోగించ దలుస్తున్నట్లు వారు సూచించారని కర్నల్ కిన్నే చెప్పారు. తమఉపయోగానికి దానిని పునర్నిర్మించవలసి వస్తున్నదనికూడా సూచించారు.

మరొక రంగ యుద్ధరంగంలో కమ్యూనిస్టు సైన్యాలు చేపట్టిన దాడిని సమితిబలాలు విజయవంతంగా ప్రతిఘటించినవి.

పాన్‌మున్‌జాన్‌లో నిన్న జరిగిన సమావేశంలో సమితి ప్రతినిధులు ప్రతిపాదించిన సైనికుల రాకపోకలకు ఉపయోగించే రేవుల ఫట్టికను కమ్యూనిస్టులు ఆమోదించారు. తటస్థదేశాలలో రిప్పాను చేర్చుకోవడంపై నా, విమానాశ్రయాల నిర్మాణంపై నా తప్పతిమ్మా అంశాలన్నిటిపై అంగీకారం కుదిరినట్లేనని కర్నల్ కిన్నే నిన్న ప్రకటించిరి.

మాస్కో రేడియో ఆరోపణ

జపాన్ సైన్యాలను కొరియా యుద్ధంలో పాల్గొనడానికి జాను పంపుమని పని తిసర్వసైన్యాధ్యక్షుడుజపాన్ ప్రభుత్వాన్ని అభ్యర్థించినట్లు మా ప్రో రేడియో నిన్న ఆరోపించినది.

గత 20 మాసాలుగా కొరియా లోని కమ్యూనిస్టు సైన్యాలు సోవియెట్ యుద్ధపరికరాలను ఉపయోగిస్తున్నవని అమెరికా సైన్యాధిపతుల వర్గాధ్యక్షుడు జనరల్ ఓమార్ బ్రాడ్లీ గతిరాత్రి పసదేశాలనాలు ప్రసంగిస్తూ ప్రకటించారు.

క్రిమిబాంబులు తయారు చేయడంలోను, క్రిమియుద్ధానికి సంబంధించిన ఇతర కార్యకలాపాలలోను అమెరికా మాజీ నాజీ జర్మన్ యుద్ధ నిపుణులను ఉపయోగిస్తున్నట్లు నవనైనా వార్తా సంస్థ ప్రకటించినది.

కొరియా యుద్ధ విరమణ రాయబారాలలో సమితితరఫున పాల్గొంటున్న అమెరికన్ సైన్యాధిపతి రియర్ అడ్మిరల్ లిబ్బీ "యుద్ధ విరమణ సంభాషణలు సఫలమయ్యేఅవకాశాలు ఉన్నవని నిన్న వాషింగ్టన్‌లో చెప్పారు.

కాశ్మీరు మధ్యవర్తి డా॥ ఫ్రాంక్ గ్రాహం

మరొకసారి ఢిల్లీ వస్తారట

కరాచీ, మార్చి 20: ఐక్యరాజ్యసమితి కాశ్మీర్ మధ్యవర్తి డా॥ ఫ్రాంక్ గ్రాహం నేటి సాయంకాలము ఢిల్లీనుండి యిక్కడికి వచ్చారు. రేపు ఆయన పాకిస్తాను విదేశాంగమంత్రిని కలుసుకుంటారు. పత్రికా ప్రతినిధులతో వారేమీ చెప్పదలచలేదు. డా॥ గ్రాహం ఇక్కడి దాదాపు ఒక వారంరోజులుండి ఈ ఉపఖండమునుండి వెళ్ళిపోయేలోపుగా మరొకసారి ఢిల్లీ వస్తారని అభిజ్ఞవర్గాలవారు అనుకొంటున్నారు. ఆయన ఉద్యోగకాలము ఈ మాసాంతముతో ముగుస్తుంది.

వఫద్‌వాయకులనిర్బంధం

శాంతిభద్రతల సంరక్షణకు ఈజిప్టుప్రభుత్వ కఠిన చర్య

కెయిరో, మార్చి 20: దేశంలో అశాంతిని, రాజద్రోహాన్ని ప్రోత్సహిస్తారన్న కారణంచేత వఫద్ పార్టి నాయకులు సెరాగ్ దీన్ పాషా, అబ్దుల్ ఫతేపాషాలను వారి వారి గృహాలలో నిర్బంధించి వుంచినట్లు ఈజిప్టు ఆంతరంగిక శాఖవారు నేడొక ప్రకటన చేశారు.

సెరాగ్ ఎల్ దీన్‌పాషా వఫద్‌పార్టి ప్రధాన కార్యదర్శి. నహాస్ పాషా ప్రభుత్వంలో ఈ ఆయన అంతరంగిక శాఖా మంత్రిగా పనిచేశారు. ఈయన్ను ఫత్తేపాషాను కెయిరోలో నుంచి పోలీసు బందోబస్తులో, పట్టణానికి 80 మైళ్లదూరంలో వున్నవారి ఇండ్లకు తీసుకుపోయికదలరాదన్న నిర్బంధాన్ని వారిమీద విధించారు. ప్రస్తుతం ప్రధానిగా వున్న వాడు, గత నవంబరులో వఫద్ పార్టి నుంచి వైదొలగిన వారు అయిన హిలాలీపాషాయే మిలటరీ గవర్నర్ జనరల్ అధికారాన్ని వినియోగించి ఈ పని చేయించారు. ఈ అరెస్టుల అనంతరం వఫద్ పార్టి సమావేశం జరిగింది. కెయిరో పరిస్థితులు బయటికి శాంతంగా వున్నట్లు మాత్రం కన్పిస్తున్నాయి.

జనవరి 26వ తేదీనాడు జరిగిన అల్లరుల సందర్భాన్ని పురస్కరించుకొని ముగ్గురు వ్యక్తులను సైనిక న్యాయస్థానంలో విచారించి ఒక్కొక్కరికి ఏడేసి సంవత్సరాలు శిక్ష విధించారు. ఈ తాలూకు విచారణలు ఇంకా జరుగుతున్నాయి.

సూయజ్ కాలువ ప్రాంతంలో మంచినీటి కాలువ ప్రాంతం నుంచి బ్రిటిష్‌వారు తమ సైన్యాలను తొలగించడమే కాక, అక్కడి నిర్మించిన అవరోధాలను విధించిన నిర్బంధాలను గూడా తొలగిస్తున్నారు. అది వరకు ఆ ప్రాంతాలనుంచి తాము బలవంతంగా వెళ్లగొట్టిన కుటుంబాలను తిరిగి రానియ్యడానికి గూడా బ్రిటిషువారు అంగీకరించారు.

బి. ఐ. ఎస్. ఎన్. కంపెనీ, లిమిటెడ్.



ఎస్. ఎస్. "రజూలా"
మద్రాసు - నాగపట్నం - పెనాంగ్ - సింగపూర్
పై స్టీమరు మద్రాసునుండి 2 ఏప్రిల్ 1952 ప్రాంతములోను నాగపట్నంనుండి 8 ఏప్రిల్ 1952 ప్రాంతములోను బయలుదేరును.
పెనాంగు, స్వెట్టన్ హాం రేవు సింగపూరులకు పరాపరిగాను. సింగపూరువద్ద ట్రాన్ షిప్‌మెంటుతో హాంగ్‌కాంగ్, హాంగ్‌కాంగ్, జపాన్, దూరప్రాచ్యములో యితర పోర్టులకును సరుకులు అంగీకరింపబడును.
ఇతర వివరములకు తగిన అడ్రసుకు వ్రాయండి:-
బిన్నీ & కో (మద్రాసు) లి॥ 7, ఆర్మీనియన్ వీధి, మద్రాసు.
మదుర కంపెనీ లిమిటెడ్, ఫస్టులైన్ బీచి రోడ్డు, నాగపట్నం.

గంటల పంచాంగం

ఖర సం॥ ఫాల్గున బ॥ ఏకాదశి
1952 సం॥ మార్చి 22 శనివారం
శు॥ ఏకాదశి ప 12-1 శ్రవ పా 4-51
వర్జ్యం రా 8-32 ల 10-0 కు.
బ॥ ద్వాదశి మార్చి 23 ఆదివారం
ఆ॥ ద్వాదశి ప9-21గన ప 2-55 వర్జ్యం
రా 9-3 ల 11-1 కు.

ఆంధ్రపత్రిక

ఒకరు లేయని యొవరించివరవరం.
యుధిష్ఠిరుడు తన మనంబున కగు ఆ
వారులకు నవిసేయుటకిని పరాయణము
పరమధర్మపరతముం కెల్లన్. (మహాభారతము)

ఖర సం॥ ఫాల్గున బ॥ ఏకాదశి
శనివారం

దక్షిణఆఫ్రికా ప్రభుత్వ జాతివిచక్షణ విధానం

అఖిల ప్రపంచమూ ఆక్షేపిస్తున్నా, నాగరిక రాజ్యాలన్నీ నిరసిస్తున్నా డాక్టర్ మలాన్ దక్షిణ ఆఫ్రికా ప్రభుత్వం 'నేటి నుండి నలుగురికి మూడే కాళ్లు'అనే పిడివాదాన్ని మానడం లేదు. దక్షిణ ఆఫ్రికాలోని రంగుజాతులవారివట్ల మలాన్ అనుసరిస్తున్న విధానాన్ని ఐక్య రాజ్యసమితి ఖండించింది. శ్వేతేతర జాతులవారికి శ్వేతజాతులవారికిమధ్య ఎలాంటి వివక్షణనుచూపరాదని ప్రపంచ జలందరికి సమాన హక్కులు ప్రాప్తమయ్యేటట్లుచూడడం సమితి రాజ్యాల విధ్యుక్త ధర్మమని సమితి ప్రణాళిక నిర్దేశించింది. డాక్టర్ మలాన్ ఈప్రణాళికను ధిక్కరించి దక్షిణాఫ్రికాలోని శ్వేతేతరజాతులకు ప్రాథమిక, ప్రాథమిక హక్కులు కూడా లేకుండాచేస్తున్నందుకు సమితి సర్వ సభ్య సంఘం తీవ్రంగా అభిక్షేపించింది. నాగరిక రాజ్యాల, సభ్య దేశాల సమితినుండివైదొలగడానికైనా మలాన్ సిద్ధమైనాడుగాని, తన అమానుష విధానాన్ని మార్చుకోవడానికి సమ్మతించలేదు.

దక్షిణాఫ్రికా భారత జాతీయుల వ్యవహారాన్ని విచారించి వారి సమస్యల పరిష్కారానికి మార్గాల నన్వేషించుటకు ముగ్గురు సభ్యులతో ఒక కమిషన్ ఏర్పడాలని సమితి పారిస్ సమావేశంలో సూచించింది. మలాన్ ప్రభుత్వ విధానంలో మార్పు రానంతవరకు, దక్షిణ ఆఫ్రికా శ్వేతజాతులలో హృదయపరివర్తన కలుగనంతవరకు ఈ త్రైరాజ్య కమిషన్ కార్యక్రమంలో పాల్గొనని ప్రయోజనంలేదని భారతప్రభుత్వం సమితి కార్యదర్శికిస్పష్టం చేసింది. తమ విధానం లోపభూయిష్టమైనదని అంగీకరింపక, అవిధానాన్ని ఇతరులచే ఆమోదించేయడానికే మలాన్ ప్రభుత్వం ప్రయత్నించుతూవున్నంతకాలం ఆ ప్రభుత్వ ప్రతినిధితో ఎంతకాలం సంప్రతింపులు జరిపినా ప్రయోజనం లేదు. ఈ కమిషన్ విచారణ వూత్తి అయ్యేవరకైనా రంగు జాతులకు ప్రత్యేకావాసముల నిర్మాణ శాసనమును అమలుజరుపకుండా వుండమని ప్రపంచ రాజ్యాలు చేసిన విజ్ఞాపనను మలాన్ పెడచెవిని పెట్టినాడు. అంటే కమిషన్ విచారణ పర్యవసానం ఎలా వున్నా తన ప్రభుత్వవిధానం మారబోదని మలాన్ ముందుగానే స్పష్టం చేశారు. ఈ పరిస్థితులలో కమిషన్ ఏర్పడడం దేనికి? ఏర్పడినా పరిష్కారం కాదని తెలిసి సమస్యాపరిష్కారానికి ప్రయత్నించడం దేనికి? వృథా శ్రమ; కాలహరణం తప్ప ఇందువల్ల లాభం ఏమీ లేదు. కనుకనే భారతప్రభుత్వం ఈ కమిషన్‌లో పాల్గొనని స్పష్టం చేసింది.

భారత ప్రభుత్వ నిర్ణయం సముచితమైందని అప్పుడే ఋజువైంది. దక్షిణ ఆఫ్రికాలోని రంగుజాతుల వోటర్లు అందరినీ వేరే వోటరుల జాబితాలో నమోదు చేయాలని మలాన్ ప్రభుత్వం చేసిన శాసనం చెల్లదని సుప్రీంకోర్టు తీర్పునిచ్చింది. మలాన్ ప్రభుత్వం శ్వేతేతర జాతులను శ్వేతజాతినుండి వేరుచేసి విడిగా వుంచడానికి ఇంతవరకూ తీసుకున్న యావత్తు చర్యలు నీతిబాహ్యమైనవని, ధర్మవిరుద్ధమైనవని ఈ తీర్పు వల్ల స్పష్టమైనది. అయినా దక్షిణ ఆఫ్రికా ప్రధానమంత్రి తన విధానాన్ని సంస్కరించడానికి సమ్మతించడం లేదు. ఈ తీర్పును త్రోసి రాజనడం ఎలాగా అనే డాక్టర్ మలాన్ ఆలోచిస్తున్నాడు. నైఋతి ఆఫ్రికా సమస్యపై ప్రపంచ న్యాయస్థానం తీర్పును పరిగణించని దక్షిణాఫ్రికా ప్రధాన మంత్రి తనకు 'ప్రాణప్రదమైన' శ్వేతేతర జాతుల నిర్మూలనా కార్యక్రమాన్ని విరమిస్తాడని ఆశించుటకు వీలులేదు. సాధ్యమైతే సుప్రీంకోర్టునైనా రద్దు చేస్తాడుగాని న్యాయవిరుద్ధమైన శాసనాలను న్యాయ సమ్మతం చేయడానికి ప్రయత్నించడు.

రంగుజాతుల వోటర్లకు ప్రత్యేకజాబితా తయారు చేయడంద్వారా అజాతులకు ఎక్కువ ప్రయోజనాలను సమకూర్చినామని ప్రభుత్వం తరఫునవాదింపబడింది. ఈ వాదనను సుప్రీమ్ కోర్టు న్యాయమూర్తి తీవ్రంగా ఖండించారు. వున్న ఆస్తిని వూడబెరుక్కొని, ఆ ఆస్తికి సరిపడ వేరే సొమ్ము చెల్లిస్తామని చెప్పితే ఎలా వుంటుందో దక్షిణ ఆఫ్రికాప్రభుత్వ వాదన ఇంచుమించు అలాగే వుందని ఈయన అభిప్రాయ పడ్డారు. ఇంతటి తీవ్ర విమర్శకు గురియైన తన విధానాన్ని మార్చుకోవటానికి ప్రయత్నించక, ఈ తీర్పును ఎలా అతిక్రమించడమా అనే మలాన్ ప్రభుత్వం ఆలోచిస్తున్నది. న్యాయాన్నిగాకపోయినా, న్యాయస్థాన తీర్పులనైనా పాటించని దక్షిణ ఆఫ్రికా ప్రభుత్వంతో వ్యవహారం చేయడం ఎవరికీ సాధ్యంగాదు. సమితి రాజ్యాలన్నీ దక్షిణాఫ్రికాప్రభుత్వం మానవ హక్కుల ప్రణాళికను అంగీకరించి అమలుపరిచేటట్లు చేయడానికి సమష్టి చర్యలు తీసుకోగలిగేవరకూ ఇక్కడి శ్వేతేతర జాతుల సమస్య పరిష్కారం గాదు.

బీహారు కాంగ్రెస్ నాయకత్వము

సిన్హాల ఎన్నికను నెహ్రూ నిషేధించలేదు

పాట్నా, మార్చి 20: బీహారు శాసనసభ కాంగ్రెసుపక్ష నాయకోపనాయకులుగా శ్రీ కృష్ణసిన్హా, అనుగ్రహ నారాయణసిన్హాగారల ఎన్నికను తనకు ఆక్షేపణ యేమీలేదని కాంగ్రెసుఅధ్యక్షుడు పండితనెహ్రూ బీహారు కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడగు లక్ష్మీనారాయణ సుధాంశుగారికి ఒక లేఖలో తెలిపారు. పండితనెహ్రూ లేఖ యిలావున్నది. మీ తంతివార్త, మార్చి 15వ తేదీ లేఖ అందినవి. మీరు సూచించినట్లు శ్రీ కృష్ణసిన్హా, అనుగ్రహ నారాయణసిన్హా గారల ఎన్నికను నేను నిషేధించి వుండలేదు. కొన్ని కారణాలవల్ల ఎన్నికకు నిలువబడ్డని వారికి సలహాయిచ్చాను. తిమకుయిష్టంబచ్చిన వారిని ఎన్నుకునే స్వాతంత్ర్యం సభ్యులకు వున్నది."

ఏ. ఐ. సి. సి. కలకత్తా సమావేశానికి ఏర్పాట్లు

(1-వ పేజీ తరువాయి)

కమిటీ సమావేశము యొక్క సరికి నాలుగైదు ముఖ్యతీర్మానములు ప్రతిపాదనకు తయారైవుంటాయి. పైజెప్పినదే మొదటి ముఖ్య తీర్మానము. ఎన్నికల అనంతరము దేశంలో ఏర్పడిన పరిస్థితులను యీ తీర్మానంలో పర్యాలోచనచేస్తూ, దేశ ఆర్థిక పునర్నిర్మాణము నకై కాంగ్రెసు మంత్రులను పరిచదవలసిన వ్యవహారపరళి నిరూపించబడుతుంది. కాంగ్రెసు యొక్క ముఖ్య లక్ష్యములను పద్యంగానే ఉన్నవరెడ్డి సంతృప్తి యీతీర్మానంలో ప్రకటింపబడును. అయితే, యిందు మూలంగా కాంగ్రెసు నాయకులపై ప్రజలు వుంచినటువంటి గొప్ప బాధ్యతలను గ్రహించి, దేశములోని శక్తి సామర్థ్యవస్తు సంపదను ప్రజాభ్యుదయార్థము సక్రమమినియోగం చేయుటకు పూనుకోవలెను. సాంఘిక ఆర్థిక వ్యవస్థలను సంస్కరించవలెను. జమీందారీలను జాగీర్దారీలను శీఘ్రంగా రద్దుచేయాలి. ప్రజాజీవితమునుఉన్నత స్థాయిలోనికి తీసికొనివచ్చిన ప్రభుత్వ వ్యవహారాలను నిర్దుష్టం చేయాలి. అంతేగాక, ప్రజా సామాన్యంతో కాంగ్రెసు నాయకులు ఎక్కువ సన్నిహిత సామాచర్యం కలిగి వ్యవహరించాలి. ప్రజాభ్యుదయానికి అక్కరకువచ్చే నిర్మాణ కార్యవిధానములో ప్రజలతో సహకరించాలి.

మతసంఘ విభేదభావం కూడదనే తీర్మానమొకటి ప్రతిపాదింపబడును. హిందూ, ముస్లిం, సిక్కు సంఘముల పరస్పర విభేదభావాన్ని వృద్ధిచేసే ఉద్యమాల నన్నింటిని ప్రతిఘటించుటకు ప్రజలు పూనుకోవలెననియు అందులో ముఖ్యంగా కాంగ్రెసువాదులు కృషి చేయవలెననియు యీ తీర్మానంలో విజ్ఞాపించ బడును.

కులతత్వ నిర్మూలనం

యీ తీర్మానంలో కులతత్వ స్పర్థలనుకూడా నిర్మూలించవలెనని ప్రత్యేకంగా నొక్కి వక్కాణింపబడును. ఇటీవల జరిగిన ఎన్నికలయందు దేశంలోని కొన్ని ప్రాంతాలలో యీ కుల విభేద స్పర్థలు ఎక్కువగా ప్రత్యక్షమైనాయి. ప్రజల అయికమత్యానికి భంగకరమైన యీ విభేద భావములను తీవ్రంగా ప్రతిఘటించి నిర్మూలించాలి. అని యీ తీర్మానంలో నిర్వచింపబడింది.

కాంగ్రెసు యొక్క ప్రత్యేక భవిష్యత్కార్యక్రమమును గూర్చి బహుశః ఒక తీర్మానం విడిగా ప్రతిపాదింప బడవచ్చును. ఇటీవల ఎన్నికలలో పోటీచేసిన 4 వేల కాంగ్రెసు అభ్యర్థులకు కాంగ్రెసు అధ్యక్షుడు ఒక యాదాస్తును పంపియుండెను. అందులో సూచింపబడిన అంశములు యీ కార్యక్రమతీర్మానము లో పొందుపరచబడును.

కాంగ్రెసు నియమ నిబంధనావళిని సవరించుట కొరకైన తీర్మానములో సవరణలేవిన్నీ విశేషించి ఉండవు. ఇప్పుడు చేయబోయే సవరణ ఒక్కటే అదేదనగా కాంగ్రెసు సభ్యత్వీయులుసుమును తగ్గించడం.

కాంగ్రెసు నిబంధనావళి సవరణయని చెప్పదగినటువంటి యితర తీర్మానములు కొన్ని నివేదింప బడవచ్చును. ఈ తీర్మానములను ఆమోదించినట్లయితే, ఉత్తరోత్తర కలిగే వ్యవహారాను భవమునుబట్టి కాంగ్రెసు నిబంధనలను సవరించడం జరుగవచ్చును. కాని, యీ కలకత్తా సమావేశంలో కాంగ్రెసు నిబంధనావళిని మార్పుచేసే తీర్మాన ప్రతిపాదన వ్యవహారీత్యా ఏమీ జరగదు. శాసనసభలలోని కాంగ్రెసు సభ్యులను, కాంగ్రెసు కమిటీలో వగైరా సంస్థలతో అనుసంధించడానికి నిన్నీ, ఎన్నికల దినాలలో ఏర్పాటు చేయబడిన తాత్కాలిక కాంగ్రెసు ప్రచారణ కమిటీలను యథాతథంగా ఉంచి పనిచేయించుటకున్నూ యీ తీర్మానములు ఉద్దేశింపబడును.

ఈ తీర్మానములను యింకా నికరమైన ఆకారంలోకి కాంగ్రెసు అధ్యక్షుడు తీసికొని రావలసి యున్నాడు.

పైజెప్పిన ప్రధాన తీర్మానమును చర్చించడమే కాకుండా, మద్రాసు రాష్ట్రంలోని రాజకీయ పరిస్థితులను గూర్చి కాంగ్రెసు, కార్యవర్గం చర్చించగలదు. మద్రాసులో కాంగ్రెసుపార్టీ నాయకుని ఎన్నుకొనే విషయమున్నూ, మంత్రివర్గాన్ని ఏర్పాటు చేసే విషయాన్ని చర్చించడమగును.

మద్రాసురాష్ట్ర మంత్రివర్గ విషయం

కాంగ్రెసు కార్యవర్గ సమావేశానికి ప్రత్యేకంగా ఆహ్వానింపబడినవారిలో సి. రాజగోపాలాచారిగారు కొకరు, కాని అస్వస్థతమూలంగా వారు సభకు హాజరయ్యే అవకాశంలేదు.

అఖిల భారత కాంగ్రెసు కమిటీ సమావేశము రెండురోజులు జరుగుతుంది. కాంగ్రెసు కార్యవర్గము యీ మార్చి నెల 24 వ తేదిని సమావేశమవుతుంది. కాంగ్రెసు అధ్యక్షుడు మార్చి 25 వ తేదిని తిరిగిఢిల్లీకి చేరుదురు.

అసెంబ్లీకి గవర్నరు రాక

మదరాసు, మార్చి 21: ఇవ్వాళ మధ్యాహ్నం అసెంబ్లీలో ఆహారదినాంతమీద చర్చ జరుగుతుండగా మదరాసు గవర్నరు శ్రీ శ్రీ ప్రకాశగారు వచ్చి కొంతసేపు చర్చలను పరిశీలించి వెళ్లారు.

సుప్రీంకోర్టు తీర్పు: మలాన్ ప్రభుత్వ వైఖరి

(1-వ పేజీ తరువాయి)

విచారణకు పెట్టటంవల్ల సుప్రీంకోర్టు ప్రతిష్ఠకు భంగం వాటిల్లుతోంది. ఇటువంటి విషయాలలో ఎంత న్యాయంగా వ్యవహరించినా, కోర్టువారు పక్షపాతం ప్రదర్శించారని ఏదో ఒక పార్టీ ఆరోపణ చేయడానికి అవకాశం వుంటుంది.

ఇలాంటి ప్రమాదానికి సుప్రీంకోర్టును గురిచెయ్యటం భావ్యంగా కన్పించటంలేదు. పార్లమెంటుకు సర్వతంత్ర స్వతంత్రాధికారం వున్నదనే విషయంలో యిక యెంతమాత్రం అనుమానానికి తావులేకుండా చెయ్యాలి. ప్రభుత్వం ఈ తీర్పును సావధానంగా పరిశీలించి, తాము తీసుకోదలచిన చర్య లేమిటో వీలువెంట ప్రకటిస్తుంది." అని ఆయన వెల్లడించారు.

దక్షిణ ఆఫ్రికా మంత్రివర్గ సమావేశం

సుప్రీంకోర్టు తీర్పు వెల్లడికాగానే, ప్రధానమంత్రి మలాన్ తన మంత్రివర్గాన్ని సమావేశపరచి ముందు కర్తవ్యం చర్చించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా కోర్టువారు తీర్పు చెప్పారు. కాబట్టి ప్రభుత్వం తక్షణమే రాజీనామా ఇవ్వాలని కోరుతూ ప్రతిపక్ష నాయకుడు జాకోబ్ స్ట్రాస్ ఒక ప్రకటన చేశాడు.

ప్రతిపక్షం తాలూకు కార్యనిర్వాహకవర్గం కూడా భవిష్యత్కర్తవ్యాన్ని గురించి చర్చించేందుకు ఈ వేళ సమావేశం అయింది.

సుప్రీంకోర్టు తీర్పుగురించి ప్రముఖుల హర్షం

నిరాహారదీక్ష వహించిన మణిలాల్ గాంధీగారు ఈ తీర్పు సంగతి వినగానే, శ్వేతేతర జాతులకు ఇది ఎంతో శుభావహమైన వార్తఅని, అంత్యానికి అంతిమంగావిజయం చేకూరక తప్పదనీ అన్నారు.

పార్సీజ్యోతిష్కవాద ప్రతికూల మహాసభ అధ్యక్షుడు ఫెన్నర్ బ్రాక్వే "దక్షిణ ఆఫ్రికాలో న్యాయవిచారణశాఖ ప్రదర్శిస్తున్న స్వతంత్రతకు విశేషవాళ్లక్కిక్కిన దినదర్శనమని అన్నారు.

"దక్షిణ ఆఫ్రికాలో నివసించే శ్వేతేతరులకు ముఖ్యంగా అక్కడి భారతీయులకు నా అభినందనలు అందజేయ గోరుతున్నాను."

కొన్ని జిల్లాలలో శ్వేతజాతివారి తప్ప ఆఫ్రికన్లు కాఫీతోటలు పెంచకూడదని ప్రభుత్వంచేసిన మరో ఉత్తర్వునుకూడా సుప్రీం కోర్టు ఇంతకు ముందే రద్దుచేసివుంది. ఇలాంటితీర్పులు వెన్వెంటనే రావటం చాలా సంతోషకరమైన విషయం" అని ఆయన అన్నారు.

సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం భారతీయుల పేర్లనుగూడా శ్వేతజాతి వోటర్ల జాబితాలో చేర్చించడానికి ప్రతికూల పక్షం ప్రయత్నించాలని ఆయన విజ్ఞప్తిచేశారు.

ఆఫ్రికన్ హక్కులను రక్షించటంకోసం కంకణం కట్టుకొని పనిచేస్తున్న శ్వేతజాతి మతగురువు రెవరెండు మైఖేల్ స్కాట్ యిలా వ్యాఖ్యానించాడు:

ఈ తీర్పువల్ల ముందుముందు చాలా విచిత్రమయిన పరిణామాలు రాకతప్పదు. సుప్రీంకోర్టు తీర్పును మలాన్ ప్రభుత్వం శిరసావహించగలదని ఆశిస్తున్నాను. రంగుజాతులలీగ తాలూకు ప్రతినిధులు ఇలా అన్నారు:

"ఈ తీర్పువల్ల మలాన్ ప్రభుత్వం యింకా అపఖ్యాతిపాలై పోగుంది. ఆయన ఇకనైనా తన జాతి విచ్ఛిన్న విధానాన్ని విరమించుకోగలడని విశ్వసిస్తున్నాము."

డాక్టర్ మలాన్ ఈ రాజ్యాంగ సమస్యను పురస్కరించుకొని మళ్ళీ ఎన్నికలు జరపవచ్చునని, అనుకుంటున్నారు. కాని ఈ సంవత్సరంలోనే ఆయన ఎన్నికలు పెడతాడా అన్నది సంశయాస్పదం.

సింధియా కంపెనీ కార్మికతగాదా

పారిశ్రామిక ట్రిబ్యునల్ తీర్పు

మదరాసు, మార్చి 21: కంపెనీకి వచ్చిన రు 4,40,897 ల లాభానికి తగ్గట్టుగ 1951 డిసెంబరు 31 తేదీలోగా పనివారి కరువుభత్యంలో కోతను భర్తీ చేయాలనీ ఈ గడువుకాలం గడచిపోయినందున కరువుభత్యాన్ని పెంచడం లో ఇక ఏ విధమైన ఆలస్యం వుండకూడదనీ విశాఖపట్నం సింధియా స్టీమ్ నావిగేషన్ కంపెనీ యజమానులకు, కార్మికులకు వచ్చిన తగాదాను విచారించి విజయవాడ పారిశ్రామిక ట్రిబ్యునల్ ఈ తగాదాకు సంబంధించిన 14 అంశాలలో కరువుభత్యంలో కోతను భర్తీ చేయటం, 18 మంది బోటు పనివారిని తొలగించడం అనే రెండు అంశాలపై మాత్రం తీర్పు చెప్పింది

తొలగింపబడ్డ 18 మంది పనివారిలో ఒకడు మరణించిన కారణాన్ని మిగిలిన 17 గురిని తిరిగి పనిలోకి తీసుకొని వారి వారి సామర్థ్యాలను బట్టి వారికి పనులు చూపించాలనికూడ ట్రిబ్యునల్ తీర్పులోవుంది.

ముస్సోరీ, మార్చి 20: హిమాలయాల్లోవున్న బద్రీనాథ్, కేదారనాథ్ క్షేత్రాలకు రెవిలోను సౌకర్యాలు కల్పిస్తున్నారు. ఈ నెలలో ఇవి తెరవబడతాయి.

కొత్తచట్టాన్ని అనుసరించి పంచాయితీల ఎన్నికలు

సాధ్యమైనంతత్వరలో జరపటానికి ఏర్పాట్లు జరుగుతున్నవి

మదరాసు, మార్చి 21: "మదరాసు గ్రామపంచాయితీల చట్టం (1950) 1951 ఏప్రిలు 1 వ తేదీనుండి అమలులోకి వచ్చింది. ఈ చట్టపుక్రింద యిదివరకు గ్రామాలలోనుండిన పాతపంచాయితీలను పునర్నిర్మాణము చేయటకు క్రమేణా చర్యలు గైకొనడమగును. పాతచట్టంక్రింద పంచాయితీలు లేని గ్రామాలలో కొత్తగా పంచాయితీలను నిర్మించుటకు కూడా ప్రయత్నం జరుగుతుంది. పంచాయితీల పునర్నిర్మాణానికి అవసరమయిన ఏర్పాట్లు కొనసాగుతోంది. శాసన సభల ఎన్నికలు పూర్తి అయిన తరువాత పంచాయితీల ఎన్నికలు జరుపబడగలవు." అని మంత్రి రోస్ విక్టోరియాగారు యీ వారమదరాసు అసెంబ్లీలో శ్రీ వేదరత్నంపిళ్ళగారి ప్రశ్నకు బదులుగా చెప్పారు.

ఇండ్లపన్ను వృత్తిపన్ను బండ్లపన్నులను అన్ని పంచాయితీలువిధిగా విధించాలని చట్టంలో మరతు కలదు. పైపన్నులను వసూలుచేయటానికి అవసరమైన ఫారములు తిమవద్దలేని కారణమున యీ వసూళ్లు వాయిదా వేయటానికి అనుమతించాలని కొన్ని పంచాయితీలు విన్నపాలు అందజేశాయి. ఆ విజ్ఞాపనలు పురస్కరించుకొని అట్టి పంచాయితీలు ఆ పన్నులను 1952 ఏప్రిల్ 1 నుండి వసూలుచేయవచ్చునని ప్రభుత్వం అనుమతి కొసగింది. పన్ను వసూలుఫారములు ముద్రించుటకు కావలసిన కాగితము దొరకలేదని కొన్ని విజ్ఞాపనలు అందినవి. తను అవసరాలను మార్కెటులో కావలిస్తే కొనవచ్చని అట్టి పంచాయితీలకు ప్రభుత్వం సూచించినదనికూడా మంత్రిగారు బదులు చెప్పారు.

పంచాయితీల ఎన్నికలు జరపటానికి తీసుకోవలసిన చర్యలు. సాధ్యతోందని శాసనసభల ఎన్నికలు పూర్తి అయినవెంటనే సాధ్యమైనంత త్వరలోనే పంచాయితి ఎన్నికలు నిర్వహించుటకు ప్రయత్నం జరుగగలదని ఒక ప్రశ్నకు బదులుగా మంత్రిగారు జవాబు చెప్పారు.

రాయలసీమలో క్షామం ఉండేదానివల్ల అక్కడి ప్రజకు అసభు భూమి సిస్తు చెల్లించుటే కష్టముగా నుండగా పంచాయితీలకు చెల్లించవలసిన వృత్తిపన్ను మున్నగువాటిని వసూలుచేయుటను ప్రభుత్వం కొంతకాలం వరకు మానివేయరాదా యని శ్రీ పి. వెంకటసుబ్బయ్యగారు ప్రశ్నించారు.

స:- ఈపన్ను వసూళ్లవల్ల కష్టంకలుగుతోందనివిజ్ఞాపనలేమైన ప్రభుత్వానికి అందితే అట్టి సందర్భాలను పరిశీలించి ఆలోచించడమగును.

ఇంజనీరింగు కాలేజీలలో హరిజనుల సంఖ్య

ఇంజనీరింగు కాలేజీలో ప్రవేశానికి దరఖాస్తు పెట్టుకొన్న 55 హరిజనులలో 47 మంది ఎంపికబడ్డారని రెవిన్యూ మంత్రి శ్రీ హెచ్. సీతారామరెడ్డిగారు ఈవారమదరాసు అసెంబ్లీలో ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. ప్రవేశం దొరకని 8 మందిలో యిద్దరు అర్హులు కారు. 5 గురు సెలెక్షనుబోర్డు ఎదుట హాజరు కాలేదు. ఒక్కడు వెనుకబడ్డజాతికి చెందినవాడై యుండలేదని మంత్రిగారు చెప్పారు.

వెనుకబడ్డ జాతులకు విద్యా సౌకర్యాలు

వెనుకబడ్డజాతులకు యిచ్చే విద్యాసౌకర్యాలుగూర్చి అడిగబడిన ప్రశ్నలకు బదులుగా కాలేజీలలో మొత్తం సీటులలో 15% షెడ్యూల్డుజాతులకు 25% వెనుకబడ్డ జాతులకు కేటాయించబడియున్నాయని మంత్రిగారు సమాధానంలో తెలిపారు. ఈ దామాషా జనాభాబట్టి నిర్ణయమై యున్నదని, వెనుకబడ్డజాతులు వారలని మితం ప్రత్యేకింపబడిన స్థానాలకు పోటీచేయటానికికూడా అప్పదమున్నందున యీ కేటాయింపు తక్కువ కొనాలదని తెలిపారు. ఈ విషయమై ఇండియా ప్రభుత్వంతో జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాలు బహిరంగ మొనర్చడం ప్రజాక్షేమకరం కాదనిమంత్రిగారు చెప్పారు.

డా॥ ఎం. వి. కృష్ణారావు కాంగ్రెస్‌లో చేరిక

మదరాసు, మార్చి 20: మదరాసు ఉత్తర పట్టభద్రుల నియోజకవర్గం నుండి లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యుడుగ ఎన్నికయిన డాక్టర్ ఎం. వి. కృష్ణారావుగారు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

పండితనెహ్రూ కలకత్తా ఆగమనం

కలకత్తా, మార్చి 21: కాంగ్రెసు అధ్యక్షుడు పండిత నెహ్రూ నేటి మధ్యాహ్నం ఢిల్లీనుండి ప్రత్యేకవిమానంలో ఇక్కడికి వచ్చారు. డమ్‌డమ్ విమానాశ్రయంవద్ద పశ్చిమ బెంగాల్ గవర్నరు డాక్టర్ హెచ్. సి. ముఖర్జీ, ప్రముఖమంత్రి డాక్టర్ బి. సి. రాయ్ ఆయనకు స్వాగతమిచ్చారు. కాంగ్రెసు స్వచ్ఛంద సైనికులదళం పండిత నెహ్రూకు సైనికవందనం సమర్పించినది.

సింహళప్రధానికి ప్రమాదం

కొలంబో, మార్చి 21: సింహళ ప్రధాని డాక్ ఫ్రీడన్ సేనానాయకే ఈరోజున మామూలుగా స్వారీచేస్తూ గుర్రంమీదనుంచి కిందపడిపోయాడు. ఆయనను వెంటనే ఇక్కడి సెంట్రల్ ఆస్పత్రిలో చేర్చారు. ఆయన శరీరం బాగాకమిలినట్లు ఆస్పత్రి అధికారులు చెబుతున్నారు."

ఆస్పత్రిలో పరీక్షచేయగా సేనానాయకేకు రెండు పక్కటెముకలు విరిగినట్లు తేలినదట, గుఱ్ఱంమీదనుంచి కిందపడిన ఆరుగంటలకు కూడా ఆయనకు ఇంకా స్మృతిరాలేదు. ఇండియా హైకమిషనరు శ్రీ కేశవమీనన్ ఆస్పత్రికి వెళ్ళారు. కాని ప్రధానమంత్రిని చూడడానికి ఇంకా ఎవరికీ అనుమతి ఇవ్వబడలేదు. సేనానాయకేను క్రింద పడేసి ఆ గుఱ్ఱం పారిపోయినదట. ఆయన వయస్సు 68 సంవత్సరాలు.

'మద్యనిషేధం రద్దుచేయాలి'

కడపజిల్లా కాంగ్రెస్ కార్యవర్గ తీర్మానం

కడప, మార్చి 21; మద్యనిషేధాన్ని ప్రజలు ఆమోదించడంలేదు కనుక, రద్దుచేయాలనీ, ఆబ్కారీ ఆదాయాన్ని దేశాభివృద్ధి కార్యాలకు వినియోగించాలనీ ప్రభుత్వాన్ని కోరటానికి కడపజిల్లా కాంగ్రెస్ కార్యవర్గం నిన్న తీర్మానించింది.

స్వామి సీతారాంగారి ఆంధ్రరాష్ట్ర ఆందోళన కాలానుగుణంకాదని నిరసిస్తూ ఒక తీర్మానంచేశారు. కడపజిల్లాలో ఇంకాఎక్కువ గంజికేంద్రాలు ఏర్పాటుచేయాలనీ, ఇర్రిగేషన్ ప్రాజెక్టుల నిర్మాణానికి పూనుకోవాలనీ కూడా తీర్మానించారు. (స్వ. వి.)

అమెరికా అధ్యక్షత

రిపబ్లికన్‌పక్ష అభ్యర్థి

పారిస్, మార్చి 20: న్యూహాంప్షైర్, మిన్నెసోటా ప్రాథమిక ఎన్నికలలో రిపబ్లికనులు జనరల్ ఐసెన్‌హోవర్‌కు అధికసంఖ్యాకంగా వోటు చేశారు. అమెరికా అధ్యక్షుపదవికి రిపబ్లికన్ పార్టీ తరఫున జనరల్ ఐసెన్‌హోవర్‌ను అభ్యర్థిగా నియమించాలా లేక సెనేటర్ టాఫ్టును నియమించాలా అనేది నిర్ణయించడానికి ఈ యెన్నికలు వుద్దేశించబడ్డాయి. విస్కాన్సిన్, న్యూజెర్సీ ఎన్నికలలో గూడా జనరల్ ఐసెన్‌హోవర్‌కే ఎక్కువ వోట్లు వచ్చేట్టున్నాయి. విస్కాన్సిన్‌లో టాఫ్ట్ పేర్ల లేకపోతే, యిక ఆయన రిపబ్లికన్ పార్టీ అభ్యర్థిగా ఎన్నుకొనబడే అవకాశం లేనేలేదనీ, నామినేషన్లకు ముందుగానే ఆయన తన అభ్యర్థిత్వాన్ని ఉపసంహరించుకో వచ్చునని, ఆయన అనుయాయులే చెబుతున్నారు. అధ్యక్షుడు ట్రూమన్ ఈ పత్రికాప్రతినిధులతో ప్రసంగిస్తూ, జనరల్ ఐసెన్‌హోవర్ యూరప్‌లో తాను వహిస్తున్న అట్లాంటిక్ సర్వసేనాని పదవిని వదలుకొని స్వదేశానికి తిరిగి రాదలిస్తే తన అభ్యంతరం ఏమీ లేదనీ, కాని ఆ పదవిని తాను విరమించుకోవటం దేశానికి క్షేమకరమే విరమించుకుంటే ఎప్పుడు విరమించుకోవటం మంచిది ఇవన్నీ ఐసెన్‌హోవర్ నిర్ధారణ చేసుకోవాలనీ అన్నారు. నేనా పదవి కుదుగా ఆయన అక్కడ అమోఘమైనసేవ చేస్తున్నాడు. రాజకీయంగా ఆయనకున్న శక్తిసామర్థ్యాలు ఎలాంటివో నాకు తెలియదు; ఆయన వృత్తిలో నైపుణ్యుడు; అందులో ఆయన అందవేసినచెయ్యి. జనరల్ ఐసెన్‌హోవర్ రాజకీయాలలో ప్రవేశించాలనుకుంటే అందుకు ఆక్షేపణ చెప్పటం నా పని కాదు.

ఇక నేను అధ్యక్షుపదవికి పోటీ చేయటం సంగతి అంటారా, కొందరు చెబుతున్నట్లు దానికి కొరియా సమస్యకూ ఏమీ సంబంధం లేదు. కొరియాలో యుద్ధవిరమణ ఒడంబడికకుదిరితే నేనాని ట్రూమన్ అధ్యక్షుపదవికి పోటీ చెయ్యదలచలేదని డెమొక్రాటిక్ నేషనల్ కైర్మన్ ఫ్రాంక్ మాకిన్నీ చేసిన ప్రకటనకు ప్రత్యుత్త[illegible]

సెషన్స్‌కోర్టులోగూడా జి. వెంకటరెడ్డి గారికి జామీను నిరాకరణ

అనంతపురం మార్చి 20: ధర్మవరం బందీపోటు కేసులో అరెస్టయి ప్రస్తుతం ధర్మవరం సబ్‌జైల్లో రిమాండునందున్న, అనంతపురం న్యాయవాది ఎం ఎల్. సి. జి. వెంకటరెడ్డిగారిని, జామీనుపై విడుదల చేయుటకు సేషను జిల్లా సెషన్స్‌జడ్జీగారు గూడా నిరాకరించారు.

తనను జామీనుపై విడుదల చేయవలసిందిగా వెంకటరెడ్డిగారు లోగడ ధర్మవరం సబ్‌డివిజనల్ మేజిస్ట్రేటుగారివద్ద దరఖాస్తు పెట్టుకొనుట దానిని మేజిస్ట్రేటుగారు నిరాకరించుట పాఠకులకు విదితమే. అందుపై వెంకటరెడ్డిగారి తరఫున ఆర్. భూమయ్యరావుగారు జిల్లా సెషన్స్ జడ్జీకోర్టులో జామీను పిటిషన్ దాఖలు చేసి, వాదించారు.

అరెస్టయిన వెంకటరెడ్డి చాలా పలుకుబడి పదవి గల వ్యక్తి అని, ఆయన సోదరుడు లిద్దరూ యింకా కొట్టుపడకుండా పరారీలో ఉన్నారు, కనుక యీ పరిస్థితిలో ఆయనను జామీను మీద వదిలినట్లయితే సాక్ష్యమును త్రిప్పివేయగలడని, చెబుతూ జిల్లా సెషన్స్‌జడ్జీ రంగయ్యశెట్టిగారు జామీను దరఖాస్తు నిరాకరించారు.

ఇక హైకోర్టులో జామీను దరఖాస్తు దాఖలు చేయబడునని తెలుస్తున్నది.

బిడ్డతో సహా బావిలో పురికిన ఇల్లాలు

గుత్తి, మార్చి 20: మొన్న ఈ వూరి బస్సుస్టాండు సమీపంలోని నూతిలో శవము కనిపించగా వెలికి తీశారు. అది ఒక ముస్లిం స్త్రీ శవం. పడిలో బిడ్డశవం కూడావుంది. పోలీసు దర్యాప్తు జరుగుతున్నది

దక్షిణ రైల్వే

మద్రాసు జిల్లా, సౌత్ వెస్ట్

లైసెన్సు నెం. 182/23 పైలు నుండి 162/28 పైలువరకు 80 పైళ్ళు చేర వేయు (Relaying) పనిసందర్భమున బారెట్టు వేయుట్కు సరకుల బండ్లు పని చేయించుట కక్షిదారులకు టెండర్లు.

దక్షిణ రైల్వే, తాయపురం రీజినల్ ఇంజనీరు పై పనికి సీలు వేసిన టెండర్లు కోరుచున్నారు. టెండర్లు వారి ఆఫీసు నందు 22-4-1952 తేది మంగళవారము మధ్యాహ్నము 12 గంటలవరకు ఇవ్వవలెను.

టెండర్లు నిర్ణీతమైన ఫారములలో పంపవలెను. టెండరు ఫారములు, ఫారము ఖరీదు క్రింద మద్రాసు, సెంట్రల్ రీజియన్, రీజియనల్ అకౌంట్సు ఆఫీసరుగారికి రు. 10/-లు (పదిరూపాయలు మాత్రమే) చెల్లించి, ఆ రశీదు నిచ్చి రీజినల్ ఇంజనీ గారి నందనుంచి పొందవచ్చును. ఏ పరిస్థితులలో గాని టెండరు ఫారముల ఖరీదు వాపసు ఇవ్వబడదు.

టెండరు ఫారములు 1952 ఏప్రిల్ 21 తేది సోమవారము సాయంత్రము 8 గంటలవరకు జారీ చేయబడును.

టెండర్లు పంపువారు తమ టెండర్లతో రాబడి పన్ను చెల్లుబడి సర్టిఫికేటు ఒరిజినల్‌లో పంపవలెను.

ధరావతు సొమ్ము రు. 3,760/-లు ముందుగా 1952 ఏప్రిల్ 21 తేది సోమవారము సాయంత్రము 3 గంటలు కాటకుండ సెంట్రల్ రీజియన్, మద్రాసు 8, రీజియనల్ అకౌంట్సు ఆఫీసరుగారికి చెల్లించవలెను.

పనివిలువ సుమారు రు. 1,88,000 లు.

కనీసపు టెండరును గాని, ఏ-టెండరును గాని అంగీకరించు బాధ్యత రీజియనల్ ఇంజనీరుగారికి లేదు.

భూములు అమ్మకము

తూర్పు గోదావరి జిల్లా

అమలాపురం తాలూకా కేశనకుర్రు గ్రామములో మాకు వుండుకున్న కన్నులంక శేరి తాలూకు యేటివారలంకలోని కమారమి యి. 70.00 లు కొబ్బరితోట యున్నూ యి. 40.00 లు విదిభూములున్నూ ప్రతులువారిగా ఒడబడిన విక్రయము నిమిత్తము 13-4-1952 దేదీని పగలు 12 గంటలు లగాయతు మా తరపు అధ రైజరు యేజంటు సుందరి వెంకట్రావుగారిచే వేలము వేయబడును. వేలము వేయు కొబ్బరితోట మంచి తురగ్మురులో నుండి విశేష కాయు కాయుచున్నదిన్నీ విదిభూములలో మిర్చి, మొంతి దనియాలు వగైరా సస్యములు వండునట్టిదిన్నీ, వచ్చిక పిట్టన్నూ కలిగియున్నవి ప్రతులుయొక్క వివరములున్నూ [redacted] ప్రతులు వగైరా వివరము [redacted] గ్రామములో [redacted] మా తరపు యేజంటు సుందరి వెంకట్రావుగారి వద్ద తెలియగలవు, శ్రీ బి. లి. వెంకటసుబ్బన్నా రావు,

క్షామబాధితులకు అన్ని విధాలా సహాయపడడమే మా అభిమతం

రాయలసీమ పర్యటన ముగించుకు వచ్చిన శ్రీమతి దుర్గాబాయిగారి ప్రకటన

మద్రాసు, మార్చి 21: "కడప జిల్లాలో రాయచోటి, బందలూరు, బద్వేలు పట్నాల్లో సహాయ కేంద్రాలను ప్రారంభిస్తున్నాము. క్షామబాధితులకు అన్ని విధాలా సహాయపడటమే మా తాత్పర్యం" అని కడప జిల్లా పంచారం చేసి వచ్చిన దుర్గాబాయమ్మగారు నిన్న ఆంధ్రపత్రిక ప్రతినిధికి చెప్పారు. శ్రీమతి దుర్గాబాయమ్మ, శ్రీమతి జయలాబాయి, శ్రీమతి పారిజాతం వాయుడుగారలు నిన్నను మద్రాసు గవర్నరు శ్రీ ప్రకాశగారిని దర్శించి కడపజిల్లాలో ఉన్న పరిస్థితిని ఎరుక చేసి, గవర్నరునిధి నుంచి తమ సహాయ కేంద్రాలకు విరాళం ఇప్పించవలసిందిగా అర్థించారు.

దుర్గాబాయమ్మ ఇల్లా అన్నారు:- "కడపజిల్లాలో జరగవలసిన తక్షణ సహాయాన్ని గూర్చి ఇక్కడ ఆయా ప్రభుత్వ శాఖాధిపతులకు నివేదించాము. ఏంచారాసుపత్రి ఒకటి మంజూరైంది. రాయచోటిలో మేము ఏర్పరచబోయే సహాయ కేంద్రాన్ని 23 వ తేదీన సాయంత్రం 6½ గంటలకు గవర్నరుగారు ప్రారంభిస్తారు. బందలూరులో 24 వ తేదీన కలెక్టరుగారు ప్రారంభిస్తారు. బద్వేలులో కూడా త్వరలోనే మరో కేంద్రాన్ని ప్రారంభిస్తున్నాము. ఈ కేంద్రాలలో ప్రజకు పనికల్పించి సహాయపడేయోచనలు, సహాయమూ చేస్తూ ఉంటారు. ఇవి గంజికేంద్రాలకు పన్ని హితంగా ఉండేటట్లుగా కార్యాలయాధికారులను నిర్ణయించారు. బుట్టలల్లటం, టేప్ తియారుచేయడం, నూలు వడికడం ఇల్లాంటిపనులు కల్పిస్తారు. ముడిపదార్థాలు సప్లయిచేసి వారికి పనికి కూలిఇస్తారు. ప్రభుత్వంవారు కూడా మాతో అన్నివిధాలా సహాయం చేస్తారు. బావులు పూడికతీసి కార్యక్రమం కొనసాగిపోతోంది."

"బద్వేలు తాలూకాలో సాగిలేరు ప్రాజెక్టు 60 లక్షలు పెట్టి నిర్మించాలని గవర్నరుగారికి ఇతిరులకు విన్నవించాము. 7 లక్షల ఖర్చుఅయ్యే అయిన కంబాలమ్మగండి స్కీముకు కూడా ప్రభుత్వం పూనుకోవాలని చెప్పాము. గవర్నరుగారు క్షామ బాధితుల ఎడ ఎంతో పానుభూతి ఆసక్తి కనుపరచారు. ఈ కార్యక్రమమంతా ఒక ఒడుకు తెచ్చాక, చిత్తూరుజిల్లా 24 వ తేదీ వెడుతున్నాము. 28 ప్రాంతాల తిరిగివస్తాము" అక్కడ గూడా జరుగవలసినపని అంతా చూసి కార్యక్రమం నిర్ణయించగలము."

క్షామ బాధితుల సహాయానికి నిధి

గవర్నర్‌చే ఏర్పాటు: విరివిగా విరాళాలివ్వమనివిజ్ఞప్తి

క్షామ బాధితులకు సహాయం చేయ మూర్చే నిమిత్తం రాష్ట్ర గవర్నరు ఒకనిధిని ఏర్పాటు చేయడానికి నిశ్చయించారు. (ఈ విషయం నిన్నటి పత్రికలోనే ప్రకటింపబడింది.) ఈ నిధికి విరివిగా విరాళాలివ్వమని ప్రజలకు విజ్ఞప్తిచేస్తూ రాజభవనం నుండి ఈ దిగువ ప్రకటన వెలువడింది:

"రాయలసీమలోని 5 జిల్లాలలో వాలుసు జిల్లాలలోనూ, ఉత్తర ఆర్కాట్, చెంగల్పట్ జిల్లాలలోనూ, దక్షిణార్కాట్, నెల్లూరు, కోయంబత్తూరు, తిరుచినాపల్లి జిల్లాలలో కొన్ని ప్రాంతాలలోనూ వానలు లేకనూ మూలు పనిపాటలకు అవకాశాలేకుండాపోయింది. దీనివల్ల వ్యవసాయంమీద ఆధారపడే జనాభాకు విపరీతకష్టం ఏర్పడింది. ఈ జనానికి సాయపడేనిమిత్తం జిల్లా బోర్డు నిర్మాణ కార్యక్రమాలు, మైనరు ఇరిగేషన్ పనులు, చికలాంసులకు, వృద్ధులకు, స్త్రీలకు, పిల్లలకు ఋణాలు, గంజికేంద్రాలు మొదలైన సహాయ కార్యక్రమాలను ప్రభుత్వం చేపట్టుతున్నది.

అయితే ఇటువంటి సంక్షోభ సమయాల్లో ప్రజలు తమ విరాళాలను చూపించి తోడ్పడటంకూడా చాలా అవసరం. అందువల్ల మద్రాసు గవర్నరుగారు మార్చి 27 వ తేదీ గురువారంనాడు మద్రాసు రాష్ట్ర క్షామ నివారణనిధిని ఏర్పాటు చేయ నిశ్చయించారు. దానికి ప్రజలంతా ఉదారంగా విరాళాలివ్వటం అవసరం.

ఈ నిధి ఏర్పడేలోపుగా కూడా బాధితులకు సహాయం అవసరంకనుక, ఉదారులంతా గవర్నరుగారి కార్యదర్శి, రాజభవన్, గిండీ (మద్రాసు) అనే చిరునామాకు తమ విరాళాలను పంపవచ్చును." అని ఆ ప్రకటన వివరిస్తున్నది.

గూడవల్లి పాఠశాల వారి ప్రశంసనీయ కృషి

గూడవల్లి, మార్చి 16. స్థానికమునుస్వామినాయుడు ఉన్నతి పాఠశాల బృందమువారు విద్యార్థులు తమ శ్రద్ధతో రాయలసీమ క్షామ బాధితుల సహాయార్థము యీతాలూకాలో చుట్టుపట్ల తిరిగి 50 బస్తాల ధాన్యము, 8 బస్తాల బియ్యము, రు 200లు కొక్కము పశువుల గ్రామమునకై 50 బండ్లగడ్డి క్రిందటి వారమున సమకూర్చి యున్నారు.

రైతు-కూలీ ప్రజాపార్టీవారి కృషి

విజయవాడ, మార్చి 17: కృష్ణా రైతు కూలీ ప్రజా పార్టి కార్యదర్శి కొల్లా రు వెంకటేశ్వర్లు, జిల్లా ఆర్గనైజరు పి. అప్పలాచార్యులు, ముత్తినేని వాకయ్యగార్లు యీనెల 14,15,16, తేదీలలో పందిగామ తాలూకాలోని యీ క్రింది గ్రామాలలో పర్యటన గావించి రాయలసీమ కరువు నివారణకు ధాన్యమును వసూలు చేసినారు.

కావరబాద గ్రామస్థులు 4 బస్తాలు జొన్నలు, బండి పాలెం గ్రామస్థులు 4 బస్తాలు, కొణగంచి గ్రామస్థులు మొత్తం 4 బస్తాలు, గుండెబోయిన పాలెం గ్రామస్థులు, 2 బస్తాలు. గంద్రాయి గ్రామస్థులు 9 బస్తాలు, జేగిపాలెం గ్రామస్థులు 2 బస్తాలు మొత్తం 25 బస్తాల జొన్నలు-యింకా ధాన్యం వసూలు నిమిత్తం రైతు-కూలీ ప్రజా పార్టి కార్యకర్తలు జిల్లా యంతటా తిరుగుచున్నారు.

ఉరవకొండ ప్రాంతీయుల దురవస్థ

అమిదాల, మార్చి 17: అమిలి నేని వలపతిగారు ఇల్లా వ్రాశారు: ఉరవకొండ తీర్కాలో ఇంతవరకూ క్షామ నివారణ పదుపాయములు ఏమాత్రమును జరుగలేదు. ఈ జిల్లాకు వచ్చిన రెవెన్యూబోర్డు సభ్యులుగాని, ముఖ్యగారుగాని ఈ ప్రాంతములలో పర్యటించలేదు. గాన, గవర్నరుగారు అనంతపురముజిల్లా పర్యటనకు వచ్చినప్పుడు, ఉరవకొండ పరిసర గ్రామములను దర్శించి, ప్రజల దుస్థితిని చూచి క్షామనివారణ పదుపాయములను యీ ప్రాంతములలో కూడా కలుగచేయవలయునని కోరుచున్నాను.

ఎలిమెంటరీ పాఠశాలల పిల్లల ఔదార్యం

కొప్పర్రు, మార్చి 18: ఈ గ్రామబోర్డు ప్రాథమిక పాఠశాల బాలబాలికల సంఘం తరఫున ప్రధానోపాధ్యాయుడు వాడ్లే రామచంద్రరావుగారి ప్రోద్బలముతో చిరంజీవులు గణపాబత్తుల కొండలరాయుడు, ఈ చిన్న అప్పారావు, పోలిశెట్టి సీతారామయ్య, పత్తిపాటి రాయణ, తోట తిరుపతి విజయకుమార్ అను బాలురు రాయలసీమ కరువునిధి అని వ్రాసిన చిన్న డబ్బాలలో యింటింటికి తిరిగి రు 10/-లు వసూలుచేసి కరువు నివారణ సంఘ కార్యదర్శి కళావెంకట్రావుగారికి పంపించివారు. ప్రతి గ్రామములోని ఎలిమెంటరీ పాఠశాల బాలబాలికలు తమవలె కృషిచేసి వసూలైనట్టియ బాలబాలికల సంఘ అధ్యక్షుడు సీతారామయ్య కోరుచున్నాడు.

ఎన్నికల పిటిషన్లు

మద్రాసురాష్ట్రంనుంచేఎక్కువ

న్యూఢిల్లీ, మార్చి 19: కేంద్ర ఎన్నికల కమిషన్ వారికి ఈరోజు వరకు 60 ఎన్నికల పిటిషన్‌లు అందినట్లు తెలుస్తున్నది.

ఇందులో 10 పార్లమెంటు ఎన్నికలకు సంబంధించినవి. 50 రాష్ట్ర శాసనసభల ఎన్నికలకు సంబంధించినవి.

ఈ ఎన్నికల పిటిషన్‌లలో ఎక్కువ పిటిషన్‌లు మద్రాసు రాష్ట్రంనుంచి వచ్చాయి. ఈ రాష్ట్రంనుంచి బాంబాయి పిటిషన్‌లు 13 దాకా వున్నాయి. ఇందులో రెండు పార్లమెంటుకు ఎన్నికలకు సంబంధించినవి. 11 రాష్ట్ర శాసనసభ ఎన్నికలకు సంబంధించినవి.

మద్రాసు రాష్ట్రం తర్వాత బొంబాయి వస్తుంది. బొంబాయినుంచి 11 పిటిషన్‌లదాకా దాఖలుపడ్డాయి. పెప్సూనుంచి వాలుసు, అస్సాంనుంచి ఏడు, బీహారు, ఒరిస్సా, మధ్యప్రదేశ్ హైదరాబాదు, రాజస్థాన్, ఢిల్లీ ఈ రాష్ట్రాలనుంచి రాష్ట్రానికి రెండు రెండు చొప్పున, సౌరాష్ట్ర, తిరువాన్‌కూరు-కొచ్చిన్, హిమాచల ప్రదేశ్‌ల నుంచి మూడు మూడు చొప్పున, పశ్చిమ బెంగాలు, అజ్మీర్, వింధ్య ప్రదేశ్, బిలాస్‌పూర్‌లనుంచి ఒకటి ఒకటి చొప్పున దాఖలు అయినాయి.

మద్రాసు రాష్ట్రంనుంచి పార్లమెంటుకు ఎన్నికయిన శ్రీ సి. ఆర్. నరసింహం (రాజాజీ కుమారుడు) ఎన్నికను శ్రీ బాల సుబ్రహ్మణ్యం సవాలు చేసారు. బొంబాయి రాష్ట్రంలో శ్రీ జి. డి. వార్తాక్ ఎన్నికను శ్రీ బొయత్ రాం గిద్వానీ, శ్రీ వి. బి. అమోన్‌జలె ఎన్నికను శ్రీమతి హంసా మెహతా సవాలు చేసారు. తిరువాన్‌కూరు - కొచ్చిన్‌లో మాజీ స్పీకరు ఎ. ఎన్. థామస్ ఎన్నికను శ్రీ పద్మనాభిమేనన్ సవాలుచేసారు. బిలాస్‌పూర్ రాజా బోటిలేకుండా నెగినట్లు ప్రకటించబడింది. ఈ ఎన్నికను బిలాస్‌పూర్‌నుంచి శ్రీ దౌలత్ రాం సవాలు చేసారు.

ఈ పిటిషన్‌లను అన్నింటిని విచారించేందుకు త్వరలోనే ఎన్నికల కమిషన్ వారు ఎన్నికల ట్రిబ్యునల్లను ఏర్పాటు చేయగలరని అనుకుంటున్నారు.

సింగపూర్ టపా

మదరాసు, మార్చి 20: ఎస్. ఎస్. జలదుర్గ మదరాసునుండి మార్చి 24 వ తేదీన సింగపూర్‌కు బయలుదేరి వెడుతుంది. 22 వ తేదీ మధ్యాహ్నం 8 గంటలలోగ జి. పి. ఓ. లో పోస్టు చేసిన వస్తువులు టపాకుఅందుతాయి.

సదాచార నిబంధనీపరిషత్ సర్వసభ్య సమావేశం రేపు 28-వ తేదీ సాయంత్రం 8 గం. కు సికింద్రాబాదు ఆవులమందియందలి కన్యకాపరమేశ్వరి ఆలయ ఆవరణంలో జరుగుతుంది.

క్షామప్రాంతాలలో స్త్రీలకూ, అవధ్యులకూ పనుల కేంద్రాలు

గవర్నరుచే 23-నరాయచోటిలో తొలికేంద్రానికిప్రారంభోత్సవం

మద్రాస్, మార్చి 20: ప్రధాన మంత్రి జాతీయ నిధినుంచి శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ రాయలసీమ క్షామ బాధితుల సహాయార్థం నిధియొకటి ఇవ్వవలసిందిగా తమకు ఇచ్చిన రూ. 25,000/- లతో ముందు కడపజిల్లాలో 3 చోట్ల 3 పనుల కేంద్రాలు వెలకొల్పడి మవుతుందని దుర్గాబాయిగారు తెలియచేశారు. వీటిలో ఒకటి రాయచోటిలోనూ, మరొకటి రాజంపేట తాలూకా బందలూరులోనూ, మూడోది బద్వేలులోనూ ఏర్పాటు చేస్తారు.

రాయచోటిలో ఏర్పాటు చేసే కేంద్రానికి 23-వ తేదీ సాయంత్రం 6-30 కు గవర్నరు శ్రీ ప్రకాశ్ గారు ప్రారంభోత్సవం జరుపుతారు. బందలూలు కేంద్రాన్ని 24-వ కడప కలెక్టరు సి. విశ్వేశ్వరందు గారు ప్రారంభిస్తారు. బద్వేలు కేంద్రం పైవారాంతంలోగా తెరుస్తారు.

ఇవికాక త్వరలోనే కర్నూలులో ఒకటి, చిత్తూరులో రెండూ పనుల కేంద్రాలను ఏర్పాటు చేయడానికి ఉద్దేశించారు.

ఈ కేంద్రాలలో స్త్రీలూ, అవధ్యులూ నూలువడుకుటకు, చాపలు బుట్టలు అల్లుట మొదలైన తేలిక పనులద్వారా పైసంపాదన చేసుకోవటానికి అవకాశాలు కల్పిస్తారు. ఈ కేంద్రాల నిర్వహణలో ప్రభుత్వ శాఖాధికారులు సర్వవిధాలా సహకరిస్తారని క్షామ నివారణాధికారి దుర్గాబాయిగారితో అన్నారట. నిర్వహణ బాధ్యతమాత్రం రాష్ట్ర సంక్షేమశాఖ వ్యవస్థాపకులపై వుంటుంది.

ఈ కేంద్రాలు ఒక్కొక్కదానికి సాలుకు రూ. 12,000/- లు అవసరమని అంచనా వేశారు. అందుచేత వీటి నిర్వహణకు దుర్గాబాయిగారు ప్రభుత్వ ధన సహాయం కోరారు. రాష్ట్ర క్షామ సహాయ కమీషనరు బి.ఎస్. హెజ్మాడీగారు ఈ విషయం ప్రభుత్వదృష్టికి తెచ్చి తగు విధంగా తోడ్పడతామన్నారట.

క్షామబాధితులకు తిండి, బట్టా సప్లయి చేయడం అత్యావసరమైన స్థితిలో పనుల కేంద్రాలు పెట్టడమేమిటన్న విమర్శకు జవాబుగా దుర్గాబాయిగారిల్లా అన్నారు: మా ఉద్దేశం పోమరితనాన్ని ప్రోత్సహించకూడదని వీలైనచోటల్లా తిండి సమకూర్చటం ప్రజలచే తిపనులు చేయించటం రెండూ కలిసి జరపాలని.

దుర్గాబాయిగారు కడపజిల్లా పర్యటన చేసివచ్చాక గవర్నరు శ్రీప్రకాశ్ గారిని సందర్శించి స్థితిగతులు వివరించారు.

దుర్గాబాయిగారు త్వరలో ప్రధాన మంత్రిని కలుసుకొని, రాయలసీమ క్షామపరిస్థితిని వివరించి, మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్మాణం తక్షణమే చేపట్టవలసిన అవసరాన్ని తెలుపుతామన్నారు. అది ప్రజలకు నిజమైనసహాయం అవుతుందన్నారు.

అఖిలభారతి మహిళామండలి, సోషలిస్టుపార్టీ వ్యవస్థలూ విరాళాలు సేకరించి రాయలసీమ క్షామ బాధితులకు సహాయపడాలని దుర్గాబాయి గారు విజ్ఞప్తిచేశారు.

రాయలసీమ క్షామనివారణ నిధి

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసువారి రాయలసీమ క్షామనివారణ నిధికి నందిగామ తాలూకా కుందంపాడు గ్రామస్థులు వాసిరెడ్డి వీరవరప్రసాద్ గారు 116/-లు విరాళాలిచ్చారు.

ఆంధ్రరాష్ట్ర రైతుసంఘ క్షామ నివారణ నిధికి యీ 18 వ తేదీవరకు 272-9-0 లభించినట్లు సహాయ కార్యదర్శి వై. వి. కృష్ణారావుగారు తెలుపుతున్నారు.

మద్రాస్ కౌన్సిల్ బడ్జెట్ చర్చ ముగింపు

సభ్యుల విమర్శలకు రెవిన్యూ, ఆర్థికమంత్రుల సమాధానాలు

మద్రాసు, మార్చి 20: ప్రశ్నల కాలానంతరం మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిలు అధ్యక్షస్థానంలో డా॥ ఎ. లక్ష్మణస్వామి మొదలియారుగారు కూర్చున్నారు. కృష్ణా జిల్లా పతిమాట్లాడుతూ: దేశంలో నియుతీ, యువక, బృందం కలసి మెలసి పని చెయ్యడానికి తగిన ప్రకృతి సుందరమైన విహారస్థలాలు ఏర్పరచాలనీ, మహిళామండలులు అధిక సేవచెయ్యడానికి ప్రభుత్వం అధిక విరాళాలు ఇవ్వాలనీ కోరారు. ఎం. డి. టి. కుమారస్వామి మొదలియారుగారు కాంగ్రెసు ప్రభుత్వం అవలంబించిన నిర్విర్య ప్రణాళికలవల్లనే కాంగ్రెసు ఎన్నికల్లో ఓడిపోయిందనీ, మళ్ళీ కాంగ్రెసుప్రభుత్వం రాకూడదనీ అన్నారు. మహమ్మద్ ఇబ్రహీంగారు ప్రభుత్వవిధానాలను విమర్శిస్తూ దూరదృష్టి రహితంగా ప్రభుత్వం వరిందని నిన్న నొక మాజీమంత్రి అంగీకరించాడనీ, ఇప్పటికైనా ప్రతిపక్షంవారు చెప్పినదాన్ని అంగీకరించి ప్రజాస్వామ్యం మంత్రులకు కల్గడం మంచిదనీ అన్నారు. నటరాజన్ గారు కాంగ్రెసువారు కాంగ్రెసు విధానాలను త్యజించి, బహిరంగంగా విమర్శించారన్నారు. అప్పటితో సభవారు ఫలహారాలకు లేచారు.

మద్రాసుకౌన్సిలు మధ్యాహ్న సమావేశానికి ఆర్. బి. రామకృష్ణంరాజుగారు అధ్యక్షత వహించారు. సప్లిమెంటరీ బడ్జెటుప్రసంగ తర్వాత డా॥ ఎ. లక్ష్మణస్వామి మొదలియారుగారు బడ్జెటు పైమాట్లాడుతూ ఇల్లా చెప్పారు:— "ఎలెక్షన్లలో జయాపజయాలు దైవాధీనం. రాజకీయ పార్టీల భాగ్యాభాగ్యాలు తిల్లక్రిందులౌతూ ఉంటాయి. మద్యనిషేధం కావాలన్న దానికి ఎవ్వరూ అభ్యంతరం పెట్టరు. అది అమలుచేసే విధానంలోనే లోపం ఉంది. మద్యనిషేధంవల్ల చాలా మేస్టు కలిగిఉండవచ్చు. గాని కాంగ్రెసుకు మెజారిటీ ఉన్న రాష్ట్రాల్లో ఈ ప్రకారం ఎందుకు అమలుచెయ్యడం లేదు? మొదటిరకం లాను తీసుకు వచ్చి అమలులో భంగం చెయ్యడం కన్న రెండవ తిరగబడి లాను తెచ్చి చక్కగా అమలు చెయ్యడం క్షేమకరం. మద్యనిషేధ నిబంధనలు ఎంతకఠినంగా ఉన్నాయో, అంత సులభంగా ప్రజలు దాన్ని ఉల్లంఘిస్తున్నారు. క్రమంగా మద్యనిషేధం పెట్టడంటే విన్నవారు లేరు. "ఫలితం ఆనుభవించకతప్పదు."

"కంట్రోళ్లు తిన్నగా అమలుచెయ్యడానికి కట్టుబడటం చేసుకోలేనప్పుడు అందుకు తమకు సిబ్బంది లేనప్పుడు కంట్రోళ్లు ఎత్తివేయడం శుభం. అయితే మంత్రులు, శాసనసభ్యుల బాధ్యత ముందు శాసనసభకే ఉండాలి. మంత్రులకుస్వతంత్రమైన అభిప్రాయం ఉండని ఎన్నికలైపోయాక గవర్నరుగారు ఎవరికీ బాధ్యత ఒప్పగించాలో వారినిపిలిచి ముఖ్యమంత్రిగా నియమించి ఉండవలసివుంది. మంత్రుల నియామకం తర్వాత జరగవచ్చు. గాని ఆయాపార్టీల అనుకూలతకోసం వేచి ఉండదగిందిగాదు. ఇందులో ఇంతి అలస్యం జరగడం విచారకరం. కౌన్సిలు ఎన్నికలవరకూ మంత్రివర్గనిర్మాణం ఆగనక్కరలేదు. ఏర్పడిన మంత్రివర్గంకన్న ఇతర పార్టీలకు బలంఉంటే శాసనసభ తొలి సమావేశం రోజునే ఓడించి ప్రభుత్వస్థానాలను ఆక్రమించవచ్చు. మెజారిటీ ఉన్న ఏకపక్షాన్ని గవర్నరుగారు ఇంట పేపిలిచి వారు ప్రభుత్వం ఏర్పరచగలరా అని అడగాలి. గవర్నరు రాజ్యాంగానికి ప్రస్తుతం ఎట్టి అత్యావసర పరిస్థితి కలుగలేదు. ముందు అట్టి అత్యావసరపరిస్థితులు కలుగవచ్చు. ఈ లోపల స్వతంత్రులు అధికారంలో ఉన్న ప్రభుత్వాన్ని బలపరచవచ్చు. ఇంగ్లండులో ఆస్క్విత్ కాలంలో 'ఫిరిష్‌బ్లాక్'వలె స్వతంత్రులుగా పని చెయ్యవచ్చు. కాంగ్రెసు ప్రమాణపత్రంపై సంతకం చెయ్యలనుకోవడంపోవ్యాప్తి విషయం. కాంగ్రెసుకు బలం లేనుగనుక రెండోస్థానంలో ఉన్నకమ్యూనిస్టులతో చేరవలెననడం ఎలిమెంటరీ స్కూలు పిల్లవాని రాజకీయాలవలె ఉన్నది. బాధ్యతగలవారు అల్లా చెప్పరాదు. ప్రజాస్వామ్యంలో స్థిరమైన ప్రభుత్వం ఉండదు. గవర్నరుగారు స్వతంత్రించి బాధ్యతను ఎవ్వరు తీసుకోవాలో నిర్ణయించాలి. రాష్ట్రం ఇప్పుడు క్లిష్టస్థితిలో ఉన్నది. బాధ్యతి స్వీకరిస్తామనేవారు ముందు పదిసార్లు ఆలోచించుకోవాలి. ఈ బడ్జెటు మిశ్రమ ఈ సభమిశ్రమ ఈ మంత్రివర్గం మిశ్రమ!

'పార్టీపద్ధతి ప్రకారం నడచుకోవాలంటే భారతదేశంలోనే గాక సర్వత్రా ప్రజాస్వామ్యానికి ఆటంకం కాగలదు. అందువల్ల పరిస్థితులను బట్టి అప్రమత్తులై వ్యవహరించాలి.'

'రాయలసీమలో క్షామాన్ని గూర్చి వెంటనే ప్రభుత్వం సహాయ కార్యాలు ప్రారంభించాలి. విద్యారంగంలో మాజీ విద్యామంత్రి చేసిన సహాయం ప్రశంసనీయమైంది. మలబారు రైతుసంస్కరణచట్టం జమీందారీచట్టాన్ని తెచ్చిన మంత్రులు ఓడిపోయినసంగతి విచారించవలసింది. మద్రాసు ఆంధ్ర, బి. ఎ. పట్టాలతో కొన్ని కొత్తపట్టాలు సమకూరాలని ప్రభుత్వం చేసిన ప్రకటన విద్యావేత్తలను సంప్రదించి చేసినది గాదన్నారు.

శ్రీ వేలూరు సుబ్బరామరెడ్డిగారు: క్షామం నోజల్లో మద్యం నిషేధమును రద్దుచేస్తే బీద ప్రజలు యిబ్బంది పడతారు. ఆహారధాన్యం కంట్రోలు చేయనప్పుడు రాష్ట్రానికి రాష్ట్రానికి సంబంధంలేకుండా చేసిన రవాణా చాలా చిక్కులు ఏర్పడుతున్నాయి. సేకరణ పంపిణీలలోని లోపాలవల్ల ప్రజలలో అసంతృప్తి యెక్కువైంది. దీనివల్ల ఆ నేక అవినీతి పర్యాలు జరుగుతున్నాయి. ఈ పద్ధతి వల్ల ఓటుమార్కు చేయకుండా నే ప్రతిఫలంతీసుకుని బాలెటు పేపరును యిచ్చివేయటం జరుగుతోంది. కనుక న్యాయంగా ఎన్నిక నిబంధనలను సంస్కరించాలని అన్నారు.

ప్రతిపక్ష నాయకుడు అబ్దుల్ లతీఫ్ ఘరూకీ మాట్లాడుతూ యిల్లా అన్నారు. ఒక వైపు క్షామం, మరొక వైపు హెచ్చుధరలు, ఆహారధరలు పెరిగి సందువ జీతగాండ్ల జీవనవ్యయం పెరిగిపోయింది. ధరలు తగ్గినా బీదవారి కేమీ లాభించలేదు. ప్రభుత్వం యీవిషయాన్ని గుర్తించాలి.

మద్యనిషేధమును తక్షణం రద్దుచేయాలి. ఇందువలన త్రాగటం తగ్గకపోగా దొంగత్రాగుడు ఎక్కువ అయింది. ఇది మద్య నిషేధం కాదు ఆత్మవంచన.

అల్ప సంఖ్యాకులు గూర్చి అడిగారంలో వున్న వారిని గూర్చి ఎంతయెక్కువ చెప్పకుంటేఅంత మంచిది. ఆఖరకు ఖలితం అల్ప సంఖ్యాకులకు ప్రాతినిధ్యం లేకుండా పోయింది. గత ఎన్నికలలో ఏపార్టీ గెలవలేదు. ఏపార్టీ ఓడలేదు. అసలు పరోక్షపద్ధతి ఓటింగ్ విధానమును అమలు జరపటమే పెద్ద పొరపాటు. ప్రజాస్వామ్య సూత్రాల సమపరించి పెద్దపార్టీ ఎన్నికలయిన కాంగ్రెసు మంత్రివర్గమును ఏర్పరచవలసివున్నా కాంగ్రెసేతర పార్టీలకు మంత్రివర్గమును ఏర్పరచే అవకాశం యిచ్చిన వారెల్లా నిర్వహిస్తారో చూడాలని సూచించారు.

రెవిన్యూమంత్రి జవాబు

రెవిన్యూమంత్రి సీతారామరెడ్డిగారు క్షామనివారణ చర్యలు గూర్చి ఇల్లా అన్నారు: శ్రీ ఆదిత్యన్ గారు, తన పార్టీ తప్పు మిగిలిన వన్నీ దొంగుతూ పరికిరావని అన్నారు. గురివింద గింజ తన వలుపు ఎరగనన్నట్లు తెలియక పోవుటేగాక తనే ఎర్రని వస్త్రమని వాదించినట్లుగ వుంది వారి ధోరణి. తిండి లేక చచ్చినవాళ్లు చచ్చారని వ్రాయగూడదని రహస్య వృత్తి త్యజించినట్లు ఒక పత్రిక వ్రాసింది. అది శుద్ధ అబద్ధం. సత్యాన్ని మరుగుపరచి నందువలన ఎవరికీ లాభం లేదు. క్షామ నివారణ కార్యక్రమంలో రాజకీయాలకు తావులేదు. సర్వవిధాలా సహాయంచేయటం అందరి యొక్క ధర్మం. ఈ కార్యనిర్వహణకు 2 కోట్ల క్రిందట ఒక ప్రత్యేక ఉద్యోగిని నియమించాం. సహాయ కార్యనిర్వహణగూర్చి సభ్యులు చేసిన ప్రతి సూచన పరిశీలించబడుతుంది. తాజుద్దీన్ పస్యాభివృద్ధి కార్యక్రమం కళ్ళ నిట్టుతుడుపు కార్యక్రమం అన్నారు. 1946-47 నుండి 1951-52 వరకు సస్యాభివృద్ధికి 16.7 కోట్లు బావుల సబ్సిడీ క్రింద 8 కోట్లు తోటకాక అభివృద్ధికి 2 కోట్లు ఖర్చు అయింది. దీనిని బట్టి యది ఎటువంటి కార్యక్రమమో వారు తెలుసుకోవచ్చును. క్షామబాధితుల సహాయం కోసం వసూలు అయిన ధాన్యం, పశుగ్రాసవిరాళములను ప్రభుత్వ ఖర్చు మీద ఉచితంగా రవాణా చేయుటకు ఏర్పాటు చేయవలసిందిగ కలెక్టర్లకు ఉత్తర్వు యిచ్చామన్నారు.

శ్రీ ఎ. బి. షెట్టిగారి సమాధానం

శ్రీ ఎ. బి. షెట్టిగారు చర్చకు సమాధానమిస్తూ అధ్యక్షుడు ఉపన్యాసకులను, గౌరవ సభ్యులను అభినందించారు. శ్రీ ఆదిత్యన్ గారికి సమాధానమిస్తూ వారిధోరణి కొత్త పూజారివలె వుంది. మొన్న తేదీవరకు కాంగ్రెసుపార్టీ విభిన్న వారు చేసిన ప్రసంగాలను, వారి నిన్నటి ఉపన్యాసమును చూస్తే వారి రాజకీయ నిజాయితీ తేలిపోతుంది. కనీసం కొత్త పార్టికైనా అంటిపెట్టుకొని వుంటారని ఆశిస్తూవున్నాను. రాజ్యాంగం అమలు రాజకీయపార్టీలపై ఆధారపడి వుంటుంది. ఎన్నికల సందడిలో అనేకపార్టీలుపుట్టాయి. 18పార్టీలు ఎన్నికల్లో పాల్గొన్నాయి. 6 పార్టీలు ఒక్క సభ్యుని కూడా గలిపించుకోలేకపోయాయి. మంత్రివర్గ నిర్మాణ విషయంలో కాంగ్రెసేతర పార్టీలకు ఏ లక్ష్యం లేకపోయినా అధికారంలో వున్న పార్టీని కూలద్రోయటంలో ఒక అభిప్రాయంలో వున్నాయి. తక్కువ పోలీసు, డబ్బులేకుండ నవయుగస్థాపనకు ఆదిత్యన్ అండ్ కంపెనీవారి ప్రయత్నాలు జయప్రదమగుగాక. ఆర్థిక మంత్రి పని సుఖమైంది కాదు. ఖుంచి కార్యదర్శి వుండాలి. ఆ అదృష్టం కాకు కలిగింది. ఖజానా ఆర్థిక సౌష్టవంగా వుండటమేగాక రాజకీయంగా చూచినా పంత్రిస్థిరంగా వుండాలి. శ్రీరామస్వామి రెడ్డియార్ ప్రపంచాన్ని వారిస్థాయిలో ప్రమాణం చూస్తారు. దక్షిణార్కాటులో జరిగిన పని ప్రభుత్వంవారు అయిదర్శ అభ్యుదయం అని ప్రకటించిన కరపత్రమును చదివితే తెలుస్తుంది. ప్రజాస్వామ్య సిద్ధాంతాలను గూర్చి లక్ష్మణస్వామి మొదలియార్ గార

పైకప్పు కడ్డీలు

పర్మిట్లు లేకుండ పైకప్పు కడ్డీలు 5/8", 1/2", 3/8", 1/4" జయా మీటరు పైజులలో సప్లయి చేయబడును. వాడుక దార్లు వ్రాయండి. మూసీన్, రాయపురం, మద్రాసు.

కావలెను

పట్టువంటి వాయిల్ చీరెలకు, ఇతర గుడ్డలకు విజయ్లు కావలెను. కాంపిల్సు ఉచితము.
Western Textiles, Ludhiana-2.

సర్వరోగ నివారిణి
సూర్యరోగ సెంటు
(రిజిస్టర్డు)
5 రకాల ఔషధ తైలములు కలిపబడును.
మస్తకశిరోబాధ, నేత్ర, కర్ణ, నాసికా, కంఠ, ఉదర, మూత్రపిండ, వాతరోగములకు ఉపయోగించు.
మద్రాసు కోర్టులో
21-3-52 శుక్రవారమునుండి
సి. భానుమతి, అంజలి, నాగేశ్వరరావు, శివరావు నటించిన
రకరేక
(తెలుగు)
రోజూ 8 ఆటలు.

గొప్ప ఆకర్షణ
తెలుగు సంవత్సరాది వారానికి
స్వతంత్రవారి
ద్రోహి
సాగర్‌లో
21—3—52 నుండి
ప్రతిదినము 8 ఆటలు.
ప్రేంకుమార్ విడుదల.

పెండరు నోటీసు

బాపట్ల తాలూకా చందవోలు గ్రామములో యున్న శ్రీ లింగోద్భవ స్వామి వారి దేవాలయమునకు (పడమర, ఉత్తరము, తూర్పు) సుమారు 141 గజముల పొడవును, బునాదినుంచి టోపిలో సహా 8 గజముల యెత్తున ప్రహారీ గోడ యిటుక, సున్నముతో కట్టి సిమెంటు వగైరా చేయుటకు కంట్రాక్టరు కావలెను. రు. 9,400/- లకు రౌస్తీమేటు మంజూరైనది. కంట్రాక్టు తీసుకొనదలచినవారు ఎర్నెస్టు డిపాజిట్టు రు. 470/- కట్టి 30—3—1952 తేదీ లోగా పెండరు పెట్టగోరుచున్నాను. 30—3—1952 తేది సాయంకాలము 8 గంటలకు అర్హతగల తిక్కువ మొత్తము పెండరు ఖాయ పరచబడును. వివరములు హెరిడిటరి ట్రస్టీవద్ద తెలుసుకొనవలెను. ఇట్లు.
కొమరవోలు చాలసుందరశర్మ,
బాపట్ల. 12-3-52. } హెరిడిటరి ట్రస్టీ, C/o కెరకటరి, బాపట్ల కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు.

మనోహ్లాదమైన చల్లదనం హాయికలిగించును

బెంగాల్ కెమికల్ వారి
గోల్డెన్ అమ్లా
తల నూనె
దాని నాణ్యత, సువాసన సాటిలేనివి. పుష్కలముగా శిరోజములను పెంచుటకు ప్రశస్తమైనది.
నేటి నుండి వాడటం మొదలు పెట్టండి. పెద్ద షాపులన్నిటిలోను దొరకును.
బెంగాల్ కెమికల్
కలకత్తా - బొంబాయి - కాన్పూర్
ఏజంట్లు:
ఎస్. జేయాయ్‌గాంజర్ & కంపెనీ, 41, బందరువీధి, మద్రాసు.

గుంటూరు మున్సిపల్ చైర్మన్ ఎన్నిక

ఏప్రిల్ 1వ తేదీకి వాయిదా

గుంటూరు, మార్చి 19: ఈ పురపాలకసంఘ సభ్యులు 15 మంది యీరోజు 11 గంటలకు పురపాలకసంఘ భవనంలో సమావేశమై చైర్మన్ ఎన్నిక ఏప్రియల్ 1వ తేదీన జరిపించుటకు వాయిదా వేస్తూ తీర్మానించారు. 16 మంది సభ్యులు యీనెల 10వ తేదీన సమావేశమై హైకోర్టు యినజ్జను ప్రకారం ఆరోజు చైర్మన్ ఎన్నిక జరుపుటకు వీలు లేకపోయినందున, ఎన్నిక జరుపుటకు యీరోజుకు ఆ సమావేశము వాయిదా వేస్తూ చేసిన తీర్మాన ఫలితంగా యీరోజు యీ సమావేశం జరిగింది. హైకోర్టు వుత్తర్వువల్ల 10వ తారీఖుకు సమావేశపరచిన కౌన్సిలు సభి సమావేశమును రద్దుచేస్తూ తాత్కాలిక చైర్మన్ సలాం సాహెబుగారు నోటీసు పంపిన సంగతి పాఠకులకు విదితమే. చైర్మన్ ఎన్నిక జరిపించవలసిందిగా తాత్కాలిక చైర్మన్‌ను కోరుతుకూడ తీర్మానం చేశారు. ప్రస్తుతం పట్టణంలోని తాత్కాలిక చైర్మన్ గారు పక్కాలంలో పట్టణమునకు తిరిగి రానిచో పురపాలకసంఘ ఎక్జిక్యూటివు ఆఫీసరుగారిని ఆరోజున సమావేశం జరిపి ఎన్నిక జరిపించవలసిందిగా కోరుతూకూడ తీర్మానించారు.

ఈ తీర్మానములను సభ్యులందరికీ పంపవలసిందిగా కమిషనరుగారినికోరుతూకూడ తీర్మానం చేశారు.

ఈ తీర్మానమును రత్నప్రభాపతిగారు ప్రతిపాదించారు. మనోహరంగారు బలపరిచారు.

జంగాలపల్లి లక్ష్మయ్యగారు సభ్యులకు తేనీటివిందు చేశారు. (స్వ. వి.)

నెల్లూరు మండల గ్రంథాలయ సంఘసభ

నెల్లూరు, మార్చి 17: నెల్లూరుజిల్లా గ్రంథాలయ సంఘ సర్వసభ్య సమావేశము మొన్న జిల్లా కో-ఆపరేటివ్ బాంకులో శ్రీ సన్నపురెడ్డి దంద్రశేఖర రెడ్డిగారి అధ్యక్షతను జరిగినది. సమావేశమునకు ఆంధ్రదేశ గ్రంథాలయ సంఘ కార్యదర్శికి శ్రీ పాతూరి నాగభూషణంగారు నెల్లూరుజిల్లా లైబ్రరీ కమిటీ అధ్యక్షుడు శ్రీ పి. వి. సుబ్బారెడ్డిగారు సహా జిల్లా అన్ని ప్రాంతములనుండి ప్రతినిధులు హాజరైనారు. వార్షికనివేదికను ఆమోదించిన మీదట ఈ దిగువవారిలో నూతన కార్యవర్గము ఎన్నుకొనబడినది. అధ్యక్షులు సన్నపురెడ్డి చంద్రశేఖర రెడ్డిగారు, ఉపాధ్యక్షులు శ్రీ కుక్కుగంటి తిరుపతిరెడ్డిగారు, కార్యదర్శి ఇనమాక కృష్ణారెడ్డిగారు, సహాయ కార్యదర్శి శ్రీ కాళహస్తి లక్ష్మీకాంతిశర్మగారు, సభ్యులు శ్రీమతి అలాడి అన్నపూర్ణమ్మ, శ్రీ పి. వి. సుబ్బారెడ్డి, శ్రీ సూరవరపు కోటయ్య, శ్రీ కాళహస్తి రామనాథం శ్రీ వెలగపూడి సుందరామదత్తు, శ్రీ అవుల శేషారెడ్డి, శ్రీ దూదికృష్ణయ్య శ్రీ ఎం. వి. రమణారెడ్డిగారలు, శ్రీ అగస్తిరాజు సుబ్బరాయుడుగారలు.

29వ ఆంధ్రదేశ గ్రంథాలయ మహాసభను నెల్లూరు, కోవూరు తాలూకాలలో ఎక్కడైనను జరుపవలసిందిగను, ఆంధ్రదేశ గ్రంథాలయ సంఘ అధ్యక్షులు శ్రీ గాడిచర్ల హరిసర్వోత్తమరావుగారిని మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిలుకు నియోగించవలసిందిగా గవర్నరుగారిని కోరుటకును, గ్రంథాలయాలు వయోజన విద్యాసంస్థలచేత నిర్వహింపబడు రేడియోలకు రు. 3/- లైసెన్సు ఇప్పించవలసిందిగను, జిల్లా లైబ్రరీ అధారిటీలో గ్రంథాలయాలకు ఎక్కువ ప్రాతినిధ్యమిప్పించవలసిందిగను, జిల్లాగ్రంథాలయ చరిత్రను సేకరించి ప్రకటించవలసినదిగను తీర్మానములు చేశారు.

అమెరికా - ఇండోనీషియా వాణిజ్య ఒప్పందం

వాషింగ్టన్, మార్చి 19: ఇండోనీషియాదగ్గర అమెరికా మూడు సం॥లలో దాదాపు 20 వేల టన్నుల తగరాన్ని కొనటానికి ఏర్పాటు చేసుకుంటూ అమెరికా ఇండోనీషియాలు నిన్న ఒక ఒప్పందం చేసుకున్నవి. మొదటి రెండు సం॥లలో పాను తగరం ధర 1 డాలర్ 18 సెంట్లు ఉంటుంది. మూడో సం॥పు ధరలు తరవాతి నిర్ణయించబడతవి.

మాస్కోలో జరగబోయే ఆర్థిక సమావేశానికి ఇండోనీషియా పార్లమెంటుసభ్యులు ఎవరయినా వెళ్లటం సంభవిస్తే, అది వారు వ్యక్తిగతంగా వెళ్లటమే భావించబడుతుందని జకర్తా రేడియో నిన్నరాత్రి ప్రకటించింది.

శ్రీకాకుళం జిల్లాలో ధాన్య సేకరణ

విరమించాలని పలువురి ఆందోళన

పిఠాపురం పుంజరికాయోచారి యం. యల్. ఎ. గారు ఇలా వ్రాస్తున్నారు.

"ఈ జిల్లాలో అన్నిధరలు, ముఖ్యంగా ఆహారదినుసుల ధరలు రోజురోజుకు తిన్నుతున్నాయి. ఇంకా తగ్గే సూచనలు కూడా వున్నాయి. ఒక వేళ యేమైనా హెచ్చినా యిప్పటివరకూ వున్న ధరలకంటే కొంచెం ఆగస్టు-డిశంబరు నెలలో హెచ్చవచ్చును. దానికంతా భయపడవలసిన అవసరం లేదు. శ్రీకాకుళం పట్నంలో స్టాట్యుటరీ రేషనింగు అమలుజరుపుతున్నాయట్టుపట్లనూ, పట్నంలో కూడా నిరుటికంటే ఆహారదినుసులు చాల చౌకగా లభిస్తున్నాయి. ఒక వేళ యీజిల్లాలో అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు కొంతవరకు సేకరణ విధానం అవసరమని ప్రభుత్వం తలచినాకూడా మెట్టప్రాంతాల్లో చేరువులక్రింద పండే ధాన్యాన్ని సేకరించడం ఎంతమాత్రం తగదు.

నాగావళి, వంశధారా నదీప్రాంతాలలో కూడా కౌలువలు ప్రవహించే పొలాలనుండైనా గతి సంవత్సరం మాదిరిగా 10 యకరాలకు పైబడితే యకరానికి ఒక బస్తాయున్నూ, 29 ఎకరాలకు పైబడితే 2 బస్తాలున్నూ సేకరణచేయడం ఉచితం. అంతేకాని జిల్లాఅంతటా 8 యు. 5 యకరాలకు యకరానికి 8 బస్తాలు, 5-10 యకరాలకు 4 బస్తాలు, 10-20 యకరాలకు యకరాకు 5 బస్తాలు సేకరించుట అన్యాయం. 10 యకరాలలోపున సేకరణలేకుండా చేయడం పాలూరు, బొబ్బిలి, తెక్కలివంటి మెట్ట తాలూకాలకు సేకరణ విరమించటం ముఖ్యం.

బొబ్బిలి సిరిపురంవంటి ఎస్టేట్లలో సేకరణ తెక్కలలో కనుపించే విస్తీర్ణంలో యథార్థానికి 2/3 వంతే పాసులోవున్న భూమి. 1/3 వంతు అదనంగా సేకరణ అందవాలు అనవసరంగా పెరిగాయి. ఇటువంటి ఎస్టేట్లలో దాళవా పంటకి నీరు సరిగా అందడం లేదు. ఎస్టేట్ క్రిందవున్నపుడు నీటిపంపిణీ యున్నంతి సుసుఖంగా యిప్పుడు లేదు రెండవపంటకి నీరు చాలా గ్రామాలకు అందటంలేదు. అసలు కౌలవ మొగలలో పెదిబ్బలు వేయుటంవల్ల వాటిని ముందు కొరంబోపనులు చేయించాలి. నీటిని అందరికిపంచే బాధ్యత ప్రభుత్వమే వహించాలి. ఈ విధంగా రెండు పంటకు నీరు అందటం మూలంగా 30,000 ఎకరాలపై 2 ఎస్టేట్లలోనూ కొద్దుగా వుండిపోతున్నది. స్వ. వి.

ఆంధ్ర రైతుకూలీ ప్రజాపార్టీ వారి తీర్మానం

శ్రీకాకుళం జిల్లా ఆహార విషయంలో స్వయంపోషకం కాదు. పాలకొండ తాలూకాపరిస్థితికికూడా అదే. అయినా యిక్కడ ధరలు పెనుకటి స్థాయికి దిగివచ్చాయి. ఇప్పుడు ప్రభుత్వం విడువకుండా ధాన్యం సేకరించితే ఈ ధరలు మళ్ళీ పెరిగిపోవచ్చును. ఇప్పుడు అన్ని ఆహారధాన్యాల ధరలు ఇంచుమించు ప్రతివారికీ అందుబాటులోవున్నాయి. ప్రభుత్వం యింకా ధాన్యం సేకరించటం స్థానిక ప్రజలకు అపకారంగా పరిణమిస్తుందని ప్రభుత్వానికి తెలుపుతూ మీసాల రాజరత్నంనాయుడుగారి అధ్యక్షతను సమావేశమైన ఆంధ్ర రైతుకూలీ ప్రజాపార్టీ సభ్యులు తీర్మానించారు.

పాలకొండ తాలూకా ప్రజల విజ్ఞప్తి

పాలవలస సంగంనాయుడు ఎం. ఎల్. ఎ. గారి అధ్యక్షతను యిటీవల సమావేశమైన పాలకొండ తాలూకా ప్రజలు, లోగడ వి. వి. గిరిగారి నాయకత్వాన ప్రభుత్వంవద్దకు రాయబారం వెళ్లినవారి సూచనమేరకు ప్రభుత్వం యీ జిల్లాలో ధాన్యసేకరణ విరమించవలసిందిగా తన తాబేదారులకు వెంటనే వుత్తరువు లియ్యాలని అభ్యర్థిస్తూ ఒకతీర్మానం చేశారు. పాలకొండతాలూకా ఆహారం విషయంలో స్వయంపోషకమని యీ సభవారు భావించి యిప్పుడు మామూలు స్థాయికి వచ్చినధరలు, ధాన్యసేకరణ విరమించకపోతే యిక్కడ మళ్లీ పెరిగిపోయే అవకాశం వుంటమే కాక, యిప్పుడు సులభంగా దొరుకుతున్న తిండిగింజలు చీకటిబజారులోకి మళ్లీ పోయి, యిక్కడ క్షామపరిస్థితులు ఏర్పడవచ్చునని వీరు ప్రభుత్వానికి హెచ్చరిక చేశారు. అంతేకాక యిప్పటికప్పుడే పండిన పంటలలో హెచ్చుభాగం స్వీయ ప్రయోజనానికి వుపయోగించుకొన్న రైతులు యిప్పుడు సేకరణకు ధాన్యం అప్పగించమంటే అట్టిది వారికి సాధ్యం కాదని కూడా ప్రభుత్వానికి విన్నవించారు.

డెటిన్యూల విడుదల

డిటిన్యూ శ్రీ పి. ఆర్. సుబ్రహ్మణ్యం (మదరాసునగరం) శ్రీ యన్. సి. శేఖరన్ అనే చంద్రశేఖరన్ పిళ్లయి (సులబారుజిల్లా) శ్రీ చలసాని వాసుదేవరావు (కృష్ణాజిల్లా) శ్రీకె. పాన్నుస్వామి ఆసారి (కోయంబత్తూరుజిల్లా) శ్రీ ఎ. లోకనాథన్ ద. ఆర్కాటుజిల్లాలను విడుదల చేయాలని ప్రభుత్వం ఉత్తర్వు చేసింది.



తొగర్చేటి భాస్కరశాస్త్రి గారి మరణం

ఆదోని, మార్చి 19: కావ్యఘోషణ ఆంధ్ర విద్యాభాదస్పతి, జ్యోతిష శాస్త్రపక్ష శాస్త్రరత్న తొగర్చేటి భాస్కరశాస్త్రులుగారు 16 ఆదివారం మధ్యాహ్నము 3 గంటలకు దివంగతులైనారని తెలుపుటకు మిక్కిలి విచారిస్తున్నాము. ఆంధ్రదేశమునందు సుప్రసిద్ధ జ్యోతిష్కులు, గత 38 సంవత్సరములనుండి అవిచ్ఛిన్నముగ పంచాంగములను గుణించుచున్న సిద్ధాంతులు. 30 సంవత్సరములుగ ఆదోని మునిసిపల్ హైస్కూలునందు ప్రధాన ఆంధ్రోపాధ్యాయులుగ పనిచేసి 2 సం॥క్రిందట ఉద్యోగము విరమించిరి. వీరికి 5 గురు కుమారులు, 4 గురు కొమార్తెలు, భార్య పౌత్రదౌహిత్రులున్నారు. ఇంతటి మేధావంతులను కోల్పోవుట రాయలసీమకు తీరని నష్టము. (స్వ. వి.)

అంటువ్యాధులకు తిరుపతిలో చికిత్సాలయం

స్థానికాధికారులతో ఆరోగ్య శాఖ డైరెక్టరు చర్చ

తిరుపతి, మార్చి 17: ఈ పట్టణంలో అంటువ్యాధుల చికిత్సాలయం యేర్పాటు చేయడం విషయమై, మద్రాసు పబ్లిక్ హెల్తుశాఖా డైరెక్టరుగారు, చిత్తూరు జిల్లాబోర్డు అధ్యక్షుడు యన్. పి. చెంగల్రాయ నాయుడు, తిరుపతి మునిసిపల్ చైర్మన్ సి. యస్. రామయ్య, దేవస్థానం కమీషనర్ సి. అన్నాజీరావుగారలను సమావేశపరచి యీ వేళ చర్చించారు. చిత్తూరు జిల్లాబోర్డు, మునిసిపల్ కౌన్సిల్, తిరుమల తిరుపతి దేవస్థానం—యీ మూడు సంస్థల డబ్బుతో యీ చికిత్సాలయాన్ని యేర్పాటు చేయాలని సంకల్పం. ఈ చికిత్సాలయాన్ని నెలకొల్పడానికి, నిర్వహించడానికి అయ్యే ఖర్చులో 4వ వంతు మున్సిపల్ కౌన్సిలున్నూ, లోగా మిగతా వ్యయాన్ని, జిల్లాబోర్డు, దేవస్థానం చెరిసగం భరించాలని, యీనాళటి సమావేశంలో తాత్కాలికంగా నిర్ణయింపబడినట్లు తెలియవచ్చింది.

2 లక్షల రూ.లు ఖర్చుపెట్టి 40 మంచాలకు అవకాశముండే భవన మొకటి నిర్మింపబడుతుంది. ప్రత్యేకంగా ఒక సర్జన్‌ను నియమిస్తారు. జిల్లాబోర్డు అధ్యక్షుడు, తిరుపతి మున్సిపల్ కౌన్సిల్ చైర్మన్, దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు. యీ ముగ్గురితో ఒక సలహాసంఘం యేర్పాటుచేస్తారు. ఈ సలహాసంఘం తోడ్పాటుతో చికిత్సలలో యాజమాన్యం జిల్లాబోర్డుకు అప్పగించబడుతుంది. ఈ చికిత్సాలయాన్ని ఏర్పాటు చేయడానికయ్యే పెట్టుబడి వ్యయంలో సగం మద్రాసు ప్రభుత్వం, మిగతా వ్యయాన్ని యీ మూడు సంస్థలు భరించవచ్చునని తెలుస్తున్నది.

ఈ సంకల్పం నెరవేరి చికిత్సాలయం యేర్పడితే, యీ రాష్ట్రంలో స్థానిక సంస్థల ప్రారంభించిన ప్రథమ వైద్యశాల యిదే అవుతుంది. (స్వ. వి.)

బేసిక్ విద్యాశిక్షణ కేంద్రాలు

మదరాసు, మార్చి 20: పట్టభద్రులైన ఉపాధ్యాయులకు బేసిక్ విద్యలో పునర్శిక్షణ తరగతులు ఫిబ్రవరి 4వ తేదీనుంచి పెంటపాడు (పశ్చిమగోదావరిజిల్లా) గవర్నమెంటు బేసిక్ ట్రైనింగ్ స్కూలులోను, మార్చి 5వ తేదీనుంచి కలుపట్టి (గుంటూరు జిల్లా) గవర్నమెంటు ట్రైనింగుస్కూలులోను ఆరంభమైనవి.

ఎండాకాలం సెలవుల్లో సెకెండరీ, ఎలిమెంటరీ గ్రేడు పంతుళ్లకు 20 కేంద్రాల్లో పునశ్శిక్షణ ఇవ్వడానికి ప్రభుత్వం ఉత్తర్వు చేసింది. ఈఒక్కొక్క కేంద్రంలో 40 మందికి శిక్షణ ఇవ్వబడుతుంది. ఏప్రిల్ 1వ తేదీనుంచి ఈ కోర్సులు ప్రారంభమౌతవి.

పల్లెల్లో కూలీలు

1952 ఫిబ్రవరి 1వ తేదీతో అంతమైన మాసార్థంలో గ్రామాల్లో పనివారల కివ్వబడిన కూలీల సూచీ సంఖ్యలకింద ప్రకటిస్తున్నాము. 1950 ఏప్రిలు 15వ తేదీతో అంతమైన మాసార్థాన్ని 100 కి ఆధారంగా తీసుకొని, ప్రభుత్వ ఆర్థిక సలహాదారుడు ఈ సంఖ్యలను లెక్కించటమైనది.

గున్నేకూలీల కూలీసూచీ సంఖ్య 126.5 విత్తులునాటి, మగ కూలీల విషయంలో కూలీసూచీ సంఖ్య 108.7 స్త్రీలవిషయంలో 121.4 పిల్లలకు 116 కలుపుతీతమగ కూలీల విషయంలో సూచీసంఖ్య 105.4 స్త్రీలవిషయంలో 123.4 పిల్లలకు 108.4 కొతా, కుప్పనూర్పిళ్ల మగకూలీల విషయంలో సూచీసంఖ్య 115.8 స్త్రీలవిషయంలో 107.9 పిల్లలకు 102.9 గొడ్లకాపరుల మగకూలీల విషయంలో సూచీసంఖ్య 133.1 స్త్రీలవిషయంలో 125.2 పిల్లకు 103.8 ఇతర వ్యవసాయ కూలీలలో మగవారి విషయంలో సూచీ సంఖ్య 109 స్త్రీల విషయంలో 121.7 పిల్లలకు 108 బడింగులకూలీ సూచీసంఖ్య 107 కమ్మరుల కూలీ సూచీ సంఖ్య 107.2 తోలు పనివాలకూలీ సూచీ సంఖ్య 120.9.

కృష్ణా గోదావరి డెల్టాలో నీటితీరువ

కౌన్సిల్ ప్రశ్నోత్తరాలు

మద్రాసు, మార్చి 20: పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు జిల్లాలో కొంత ప్రాంతంలోను నీటితీరువా రేటు రూ. 6-4-0 లనుంచి రూ. 5 లకు తగ్గించవలసిన మెర్జలి బ్యాంక్సు కమిటీవారు 1937 లో సూచించారనీ, వాటిని తగ్గించడానికి తగిన అవసరం లేదనీ మద్రాసు ప్రభుత్వ రెవన్యూ మంత్రి పోలహార్వి సీతారామరెడ్డిగారు ఇవాళ మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిలు ప్రశ్నోత్తరాల సమయంలో ఆర్. సూర్యనారాయణ రావుగారి ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. భూమి సంస్కరణల సంఘంవారు పంపిన నివేదికను, ఇతర విషయాలను ప్రభుత్వంవారు ఆలోచిస్తున్నారనీ, ఈ సందర్భంలో రెవెన్యూబోర్డువారి నివేదిక పరిశీలనలో ఉన్నదనీ రెవెన్యూమంత్రి ఉపప్రశ్నకు సమాధానంగా తెలిపారు.

ఆర్. సూర్యనారాయణ రావుగారు అడిగిన ఒక ప్రశ్నకు సమాధానంగా ఆహారమంత్రి 1951-52 సంవత్సరానికి తీవ్రసాగు ప్రణాళికలకు యా. 216.85 లక్షలు గ్రాంటు రావలసి ఉన్నదనీ, పూర్తి గ్రాంటు ఇవ్వాలని ప్రభుత్వం కోరినదనీ, పూర్తి సబ్సిడీ గ్రాంటు ఇవ్వడం సాధ్యంగాదని భారతప్రభుత్వం తెలిపారని చెప్పారు.

దక్షిణభారత ఉపాధ్యాయ సంఘం వారు ఉపాధ్యాయుల జీతాల హెచ్చింపు సందర్భాన ఇచ్చిన విజ్ఞప్తి ఆలోచనలో ఉన్నదనీ, సెకండరీ పాఠశాలలోని సెకండరీ గ్రేడు టీచర్ల ఎల్. టి.ల జీతాల హెచ్చింపు సంగతి ఇంకా ఆలోచనలోనే ఉన్నదనీ విద్యామంత్రి మరో ప్రశ్నకు సమాధానమిచ్చారు.

ముప్పర్రు పంచాయతీబోర్డు

ఆత్మకూరు గోవిందాచార్యులుగారి ప్రశ్నకు సమాధానంగా ఆహారమంత్రి ఇల్లా చెప్పారు: "ముప్పర్రు పంచాయితీబోర్డు అధ్యక్షులు దాసరి బందనంగారిని గూర్చి పిటిషను ప్రభుత్వానికి స్థానికసంస్థల ఇన్‌స్పెక్టరుకు చేరినవి. జిల్లా పంచాయతీ ఆఫీసరును ప్రభుత్వంవారు వాటినివిచారించమన్నారు. ఏబూరు డెప్టీ పంచాయతీ ఆఫీసరుగారు సంగతి విచారించారు. 1951 జూన్ 25వ తేదీ పూర్వం రిపోర్టు రాలేదు. పిటిషనరు కోటయ్యనాయుడుగారిని సెప్టెంబరు 14వ తేదీన ముప్పర్రు పంచాయతీ బోర్డుకు హాజరుకావలసిందని డెప్టీ పంచాయతీ ఆఫీసరు నోటీసు ఇచ్చారు. ఆయన రానూలేదు. నల్లురెడ్డిని విచారించమని కోరారు. అందులో ఒకరైన పెరపాడు పంచాయతీ అధ్యక్షులూ, వాయుకుగూడెం నివాసీవచ్చి తమ కేమీ విషయం తెలియదని చెప్పారు. సెప్టెంబరు 24వ తేదీన ఇన్‌స్పెక్టరుకు నివేదిక పంపబడింది. 1928 లో ముప్పర్రు పంచాయతీ ఏర్పడింది. ఇంతవరకు అధ్యక్షులైన ఆర్గురిలో, ద్రవ్యగుర్వినియోగానికి ఇద్దరు తొలగించబడ్డారు. వారిని కోర్టువారు శిక్షించారు.

వ్యవసాయానికి కొత్త పంపింగ్ స్టేషనులు

గురువారంనాడు రాష్ట్రఅసెంబ్లీలో శ్రీ వెన్నలకంటి రాఘవయ్యగారు అడిగిన ప్రశ్నకు సమాధానంగా రాష్ట్రంలో వ్యవసాయపనుల నిమిత్తం 14 కొత్త పంపింగ్ స్కీములు ప్రభుత్వం ఆలోచనలో నున్నాయని ఆయాశాఖలు వాటిని పరిశీలిస్తున్నాయని వ్యవసాయమంత్రిగారు సమాధానం చెప్పారు. ఆలోచనలోనున్న స్కీములేవనగా (1) తూర్పుగోదావరి తోలిగెడ్డ పంపింగ్ స్కీము (2) తూర్పు గోదావరి వేమగిరి పంపింగ్ స్కీము (3) తూర్పు గోదావరి తులిభోగకాలువ పంపింగ్ స్కీము (4) తూర్పు గోదావరి బిక్కవోలు కాలువ పంపింగ్ స్కీము (5) కొయంబత్తూరు కావేరిపురం, పంపింగ్ స్కీము (6) కృష్ణా వస్తుపల్లి పంపింగ్ స్కీము (7) కృష్ణా ఎదురు మొండిలంక పంపింగ్ స్కీము (8) గుంటూరు రామలింగాపురం పంపింగ్ స్కీము (9) నెల్లూరు సుండ్లమడకవదినుండి నీరు నువ్యవసాయానికి పంపుచేసి జమ్మలమడక గ్రామానికి వసతులుకలుగజేసే పంపింగ్ స్కీము (10) నెల్లూరు: యర్రచెరువు తరుమివయ చెరువు ఆయకట్టు భూములకు పెన్నానదినీరును పంపుచేయు స్కీము (11) నెల్లూరు కల్లూరు వల్ల చెరువు ఆయకట్టు భూములకు అదనపు నీరు పెన్ననుండి సప్లయి చేయటానికి పంపింగ్ స్కీము (12) తూర్పు గోదావరి జగన్నాథపురం ఆరగోలను నవాబ్ పాళెం పంపింగ్ స్కీము (13) చెంగల్పట్టు పాలార్ నది పంపింగ్ స్కీము. (14) తూర్పుగోదావరి చెరుకులంక పంపింగ్ స్కీములు పై 14 స్కీములలో 8 స్కీములు నెల్లూరుజిల్లాకు సంబంధించినవి. గుండ్లకమ్మ నదినుండి నీరు పంపుచేసే స్కీమును వ్యవసాయ పబ్లిక్ వర్క్సుశాఖలు పరిశీలిస్తున్నవి. తతిమ్మా రెండుస్కీములు పబ్లిక్ వర్క్సుశాఖ పరిశీలిస్తోంది. గుంటూరుజిల్లాలో ఉండవల్లి తాడేపల్లి పంపింగ్ స్కీము, కృష్ణాజిల్లాలో పటమట పంపింగ్ స్కీములను ప్రభుత్వం వారిదివరకు అమోదించియున్నారు. నెలూరుజిల్లాలో యేస్కీములు ఆమోదింపబడలేదు. గాష్టరులో మిగతాచోట్లలో 5804 ఎకరాల భూములు సాగుకొనగలవు. అని మంత్రిగారు సమాధానంలో తెలిపారు.

చైనావెళ్లే భారత రాయబార వర్గంలో శ్రీమద్దుర్గాబాయమ్మ

మద్రాసు, మార్చి 21: శ్రీమతి దుర్గాబాయమ్మగారు శ్రీమతి విజయలక్ష్మిగారితో పాటు చైనాకు శాంతి సాంస్కృతిక రాయబారవర్గంలో సభ్యురాలుగా ఉండాలని ఆహ్వానింపబడ్డారని తెలుస్తోంది. ఆమె ఈ సందర్భంలో ఢిల్లీ రెండో తేదీ బయలుదేరి పడతారు.

మద్రాసు పోర్టుట్రస్టు సభ్యునిగా కె. గోపాలస్వామిగారి ఎన్నిక

మద్రాసు, మార్చి 20: కర్నూలు రి గోపాలస్వామిగారు ఆంధ్ర వాణిజ్య మండలి ప్రతినిధిగా నూటెగింజలు, వ్యవసాయ ఉత్పత్తిసంస్థల పక్షాన మద్రాసు పోర్టుట్రస్టుకు ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు.

ముఖ్యనదుల నీటిమట్టం

మదరాసు, మార్చి 20: కొన్ని ముఖ్యనదులు, రిజర్వాయర్ల నీటిమట్టం ఈ విధంగా వుంది: పెరియార్ 18 తేదీన 23.15 అడుగులు. పాపనాశనం 18 తేదీన 83.64 అడుగులు. కృష్ణా 18 తేదీన మెనస్ 1-0, గోదావరి 19 తేదీన మైనస్ 1-10. మెట్టూరు 19 తేదీన 42.35 అడుగులు.

అధికోత్పత్తికి
కిర్లోస్కర్
సెంట్రిఫ్యూగల్ పంపు
వాడండి
నీటి సప్లయి సమస్యా పరిష్కారమునకు కేటలాగు తెప్పించుకొనండి.

కిర్లోస్కర్
సెంట్రిఫ్యూగల్
పంపు.....

కిర్లోస్కర్ బ్రదర్సు, లిమిటెడ్.
కిర్లోస్కర్‌వాడి.

THE KEY To Better Listening



మాడల్ 5112
ఎ.సి మెయినులకు
మాడల్ 5214
ఎ.సి.,లేక డి.సి మెయినులకు
దీనితోకూడిన ఆకారముగలిగి మిక్కిలి ఉత్తమ తరగతికి చెందిన ఈ 6 వాల్వు 5 బేండ్ రేడియోకు విస్పష్టమైన లౌడ్ స్పీకరు, గ్రిల్, ట్యూనింగ్ స్కేల్సు అమర్చివున్నవి.
ఇండియాలో ధర. 750/-
"HIS MASTER'S VOICE" Radio
THE GRAMOPHONE CO., LTD. CALCUTTA - BOMBAY - MADRAS - DELHI

పాపాయి పుట్టింది

శైశవదశలో గారాబంగా పెరిగి, బాల్యదశలో శ్రద్ధ చేయబడే నేటి పిల్లలే త్వరలో ప్రపంచంలో స్వతంత్ర జీవన సాగిస్తారు. తమ బిడ్డల భావి సంక్షేమాన్ని, భద్రతను సుస్థిరపరిచే తల్లిదండ్రులే బుద్ధిమంతులు, ధన్యజీవులు. ఇప్పుడు భద్రపరిచే సొమ్మును యోచించి పెట్టుబడి పెట్టడం ద్వారా బిడ్డల భావి సౌకర్యాలను సుస్థిరపరచవచ్చు.

పన్నెండు సంవత్సరాల నేషనల్ సేవింగ్స్ సర్టిఫికేట్లపై పెట్టుబడి పెట్టడం కన్న ఉత్తమం మరేదీ లేదు.

- చేరువనున్న తపాలాఫీసునుంచి సులభంగా పొందవచ్చు.
- రు. 100 కు 12 సంవత్సరాలలో రు. 150 లభిస్తాయి.
- 50 పర్సెంటు బోనసుపై అదాయపు పన్ను చెల్లించ నక్కరలేదు.

నేషనల్ సేవింగ్స్ సర్టిఫికేట్లు

సొమ్ము వాపసుకు భారతప్రభుత్వం హామీనిస్తుంది
మీ బిడ్డకు భద్రత అను కానుక నివ్వండి
భారత నేషనల్ సేవింగ్స్ కమీషనర్, ఆర్థికమంత్రి కార్యాలయం, గార్డన్ రీచ్, సిమ్లావారి ప్రకటన
AC 291 48



బిడ్డల చర్మాన్ని చల్లపరచును
ఉద్రేకమును శమనపరచును!
వానిని తల్లులు గూడా ఉపయోగిస్తారు!
ఈ సిల్కువలె మెత్తనైన సువాసన టాల్కం పొడరు మృదువైన చర్మాన్ని పట్టువలెవుంచును. అలంకరణ ప్రియులైన స్త్రీలెల్లప్పుడు దీనినే వాడుతారు.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Pat
No. 7, Thambu Chetty Street, Madras.